RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 258, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, మంగళవారం - 23 - డిసెంబర్ - 2025 , వెల రూ.5/-

### గంజాయితో అల్జీమర్స్ రోగులకు చికిత్స...
## ఆశ్చర్యకరమైన ఫలితాలు

అల్జీమర్స్ రోగుల్లో మతిమరుపును గంజాయి అడ్డుకుంటున్నట్లు వెల్లడి



ఆస్ట్రేలియా పరిశోధకులు జరిపిన అధ్యయనంలో కీలక ఫలితాలు

గంజాయి నూనె మైక్రోడోస్‌లతో సానుకూల మార్పులు గుర్తింపు

2లో

### బంగారం ధర మళ్లీ పెరుగుతోంది... ఎందుకంటే..

భారత్‌లో ఆల్ టైమ్ గరిష్ఠానికి చేరిన బంగారం ధరలు



రూ.1.35 లక్షల మార్క్‌ను దాటిన 10 గ్రాముల పసిడి

అమెరికా ఫెడ్ వడ్డీ రేట్ల కోత అంచనాలతో పెరిగిన డిమాండ్

2లో

### కెనడా కీలక నిర్ణయం..
## స్టార్ట్-అప్ వీసా కార్యక్రమం నిలిపివేత



ఎదాని స్థానంలో తమ దేశంలో వ్యాపారాలు ప్రారంభించే విదేశీయుల కోసం కొత్త పథకం

ఈ మేరకు 2026లో పైలట్ ప్రాజెక్టు ద్వారా శాశ్వత నివాసానికి కొత్త స్కీమ్ అంటూ ఐఆర్‌సీసీ ప్రకటన

2లో

## ప్రతి మహిళకు ఈ కార్డు
# చేరేలా చూడాలి

- మహాలక్ష్మి పథకంతో లాభాల్లోకి ఆర్టీసీ
- గత ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ పీఎఫ్ బకాయిలు రూ.1,400 కోట్లు
- మహాలక్ష్మి పథకం కింద ఇప్పటివరకు 255 కోట్ల ఉచిత ప్రయాణాలు నమోదయ్యాయి
- సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులకు కాస్మొటిక్, మెస్ చార్జీలను రెట్టింపు చేసింది
- ప్రతి మూడు నెలలకోమారు ఆ చార్జీలను చెల్లిస్తోంది
- ప్రభుత్వ సహకారం ఉన్నప్పటికీ, సంస్థ సొంతంగా ఆదాయాన్ని పెంచుకునేందుకు చర్యలు తీసుకోవాలి



హైదరాబాద్: మహాలక్ష్మి పథకం వల్ల ప్రజా రవాణా సంస్థ లాభాల్లోకి వచ్చిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తమ ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులకు కాస్మొటిక్, మెస్ చార్జీలను రెట్టింపు చేసిందని, ప్రతి మూడు నెలలకోమారు ఆ చార్జీలను చెల్లిస్తోందని వెల్లడించారు. ప్రజాభవన్‌లో ఆర్టీ సీ, బీసీ సంక్షేమ శాఖ అధికారులతో ఆయన సమీక్షించారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, రవాణాశాఖ జేటీసీలు, ఎంజేపీ కార్యదర్శి మిగతా.. 2లో



2లో

## 'చంద్రబాబుపై కేసీఆర్ మాట్లాడింది వంద శాతం కరెక్ట్'

- కూటమి ప్రభుత్వం మీద వ్యతిరేకత పెరుగుతోంది
- వైఎస్సార్‌సీపీలోకి చేరికలు జరుగుతున్నాయి
- దళితులు వైఎస్సార్సీపీలో చేరకూడదా?..
- దళితులకు చిల్లిన్ ఏరినా థియేటర్లో అడుగుపెట్టే అర్హత లేదా?.
- దళితులంటే అంత చిన్న చూపా చంద్రబాబు?అని గుడివాడ ఆగ్రహం వ్యక్తం

## వైఎస్ జగన్ పులివెందుల పర్యటన..

మూడు రోజుల పాటు పలు కార్యక్రమాలకు హాజరు

నేడు(మంగళవారం) పులివెందుల క్యాంప్ ఆఫీస్‌లో ప్రజాదర్బార్

ఎల్లుండి(బుధవారం) ఉదయం ఇడుపులపాయలో క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలకు హాజరు

సాయంత్రం భాకరాపురం క్యాంప్ ఆఫీస్‌లో ప్రజాదర్బార్



తాడేపల్లి: నేటి(డిసెంబర్ 23 మంగళవారం) నుంచి వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పులివెందులలో పర్యటించనున్నారు. మూడు రోజుల పాటు పలు కార్యక్రమాలకు హాజరుకానున్నారు. నేడు(మంగళవారం) పులివెందుల క్యాంప్ ఆఫీస్‌లో ప్రజాదర్బార్ నిర్వహించనున్నారు. ఎల్లుండి(బుధవారం) ఉదయం ఇడుపులపాయలో క్రిస్మస్ ప్రత్యేక ప్రార్ధనలకు హాజరుకానున్నారు. సాయంత్రం భాకరాపురం క్యాంప్ ఆఫీస్‌లో ప్రజాదర్బార్ నిర్వహించనున్నారు. 25న ఉదయం 8.30 గంటలకు సీఎస్ఐ చర్చిలో జరిగే క్రిస్మస్ వేడుకలకు హాజరు కానున్నారు. మిగతా.. 2లో



2లో

## అదానీ, అంబానీల కోసమే ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేశారు

- రామ్ జీ చట్టాన్ని తీసుకురావడంపై సీతక్క ఫైర్
- గాంధీ పేరు తీసేసి ఆయనను మరోసారి హత్య చేశారన్న సీతక్క
- పథకాన్ని కాపాడాలని అన్ని గ్రామాల్లో తీర్మానం చేస్తామని వెల్లడి

### చంద్రబాబును ఓసారి గురువు అంటారు,
## మరోసారి కాదంటారు



రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు విమర్శ

చంద్రబాబు మీ గురువు అని మేం అంటే రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేస్తాడన్న హరీశ్ రావు

మొన్న వెంకయ్యతో స్వయంగా చంద్రబాబే తన గురువు అని అంగీకరించాడని వెల్లడి

ఓసారి దేవత అంటారు, మరోసారి బలిదేవత అంటారని విమర్శ

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గురువు అని అంటే ఆయన తమపై విమర్శలు చేస్తారని, కానీ మొన్న మాజీ ఉపరాష్ట్రపతిని కలిసి చంద్రబాబే తన గురువు అని చెప్పారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఒకసారి చంద్రబాబు నీ గురువు అంటే మిగతా.. 2లో

## బెల్టు షాపుల కట్టడికి
# హర్యానా మోడల్‌పై అధ్యయనం

- ఆదాయం కాదు... ఆరోగ్యకరమైన వృద్ధి సాధించాలని సూచన
- లాటరీ విధానం, రిటైలర్ మార్జిన్ పెంపుపై పున'పరిశీలన
- ప్రతీ మద్యం బాటిల్ పైనా ప్రత్యేక గుర్తింపు నెంబర్ ఉండాలని ఆదేశం

### ఆబ్కారీ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష



అమరావతి: రాష్ట్రంలో మద్యం విధానాన్ని వ్యాపారంలా చూడకుండా, ఆరోగ్యకరమైన వృద్ధి సాధించేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. ఆదాయమే లక్ష్యంగా విధానాలు ఉండకూడదని, మద్యాన్ని కూడా ఒక ఉత్పత్తిలానే పరిగణించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం అనుసరిస్తున్న లాటరీ ద్వారా షాపుల కేటాయింపు, అప్లికేషన్ ఫీజు, ఇంకా... లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్, రిటైలర్ మార్జిన్ పెంపు... తదితర అంశాలపై మరింత కసరత్తు చేయాలని సూచించారు. బార్ ఏఆర్ఈటీ (అడిషనల్ రిటెయిల్ ఎక్సైజ్ టాక్స్) మినహాయింపు ఇచ్చే విషయాన్ని పరిశీలించాలని సీఎం నిర్దేశించారు. అక్రమ మద్యాన్ని అరికట్టడం, బెల్టు షాపుల నియంత్రణ, డిజిటలైజేషన్, పర్యావరణ పరిరక్షణకు సంబంధించి సంస్కరణలు తీసుకురావాల్సిందిగా అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. మిగతా.. 2లో

## ఘోర బస్సు ప్రమాదం..

### 15 మంది దుర్మరణం

సెంట్రల్ జావా ప్రాంతంలో ఈ తెల్లవారుజామున ఘటన

మరో 19 మందికి తీవ్ర గాయాలు

నియంత్రణ కోల్పోయి డివైడర్‌ను ఢీకొట్టి బస్సు బోల్తా



ఇండోనేషియా: ఇండోనేషియాలోని సెంట్రల్ జావా ప్రాంతంలో ఈ తెల్లవారుజామున పెను విషాదం చోటుచేసుకుంది. సెమరాంగ్ నగరంలోని క్రాప్యాక్ టోల్ గేట్ వద్ద ప్రయాణికులతో వెళ్తున్న బస్సు ఘోర ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో 15 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో 19 మంది తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మిగతా.. 2లో

## 'శాంతి' బిల్లుకు
# రాష్ట్రపతి ఆమోదం..

- అణురంగంలో ఇక ప్రైవేట్ భాగస్వామ్యం
- ఈ మేరకు నోటిఫికేషన్‌ను విడుదల చేసిన కేంద్రం
- ఈ బిల్లు ద్వారా అణు రంగంలో ప్రైవేట్ భాగస్వామానికి మార్గం సుగమం
- 1962 నాటి అణుశక్తి చట్టం, 2010 నాటి అణు బాధ్యత సంబంధిత చట్టాల రద్దు



ఢిల్లీ: సస్టెయినబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. ఈ మేరకు కేంద్రం తాజాగా ఓ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మిగతా.. 2లో



2లో

## తెలంగాణను వణికిస్తున్న చలి...

- పలుచోట్ల సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు!
- తెలంగాణను కమ్మేసిన తీవ్రమైన చలిగాలులు
- సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో అత్యల్పంగా 5 డిగ్రీల ఉష్ణోగ్రత
- 17 జిల్లాల్లో 10 డిగ్రీల కంటే తక్కువకు పడిపోయిన ఉష్ణోగ్రతలు

# ఘనంగా గణిత దినోత్సవం



ఏన్కూరు, నేటి శుభోదయం:: గణిత శాస్త్రవేత్త, శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక గురుకుల విద్యాలయంలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తయారుచేసిన మ్యాథ్స్, మోడల్స్,ఎగ్జిబిషన్ ను విద్యార్థులు, ఉపాధ్యాయులు తిలకించారు. నిజజీవితంలో




ఉపయోగపడే గణిత మోడల్స్ ఆకర్షించాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రిన్సిపాల్ వేము రాజు మాట్లాడుతూ విద్యార్థులు తయారుచేసిన ఎగ్జిబిషన్ చూసి, ఇదే స్ఫూర్తితో ముందుకెళితే తప్పనిసరిగా గొప్ప శాస్త్రవేత్తలు అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీనివాస రామానుజన్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. గణిత ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయురాలు ఎం లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఛత్తీస్గఢ్లో మావోయిస్టుల భారీ డంపు స్వాధీనం

## గాలింపు చర్యల్లోఆయుధ కర్మాగారం కూల్చివేత




హైదరాబాద్ , నేటి శుభోదయ ::: ఛత్తీస్ గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాలో సీఆర్పీఎఫ్, జిల్లా పోలీసులు చేపట్టిన జాయింట్ కూబింగ్ ఆపరేషన్లో మావోయిస్టుల అతిపెద్ద ఆయుధాల తయారీ కర్మాగా రాన్ని గుర్తించి ధ్వంసం చేశారు. మీనగట్టా అటవీ ప్రాంతంలో కర్మాగారం ఉందనే సమాచారంతో భద్రతా బలగాలు రంగం లోకి దిగాయి. ఈ మేరకు వారికి ఆయుధాల డంప్ అభ్యమైంది. అందులో 8 సింగిల్ షాట్ రైఫిల్స్, 12 బోర్ కార్రిడ్జు 15. ఎలక్ట్రిక్ డెటోనేటర్లు 5, కార్టెక్స్ వైర్ 30 మీటర్లు, మల్టీమీటర్ 1, సేఫ్టీ ఫ్యూజ్ 30 మీటర్లు, పీఈకే పేలుడు పదార్థం 2 కిలోలు, ఎన్ఎఫ్వో పేలుడు పదార్థం 1 కిలో, అమ్మోనియం నైట్రేట్ 10 కిలోలు, వైర్లెస్ వీహెచ్ఎఫ్ సెట్లు 8, ఒక వెల్డింగ్ మెషిన్, ఒక కట్టర్ మెషిన్, మావోయి స్టుల యూనిఫామ్స్, యూనిఫాం తయారీ సామగ్రి, విప్లవ సాహిత్యం, అదేవిధంగా సింగిల్ షాట్ రైఫిల్ ఫ్యాక్టరీకి అవసర మైన భారీ మొత్తంలో ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కిరణ్ చౌహాన్ మాట్లాడుతూ ఈ కర్మాగారం మావోయిస్టులు భద్రతా బల గాలపై దాడులు చేయడానికి ఆయుధాలు తయారు చేసేందుకు ఉపయోగిస్తున్నా రని తెలిపారు. డంప్పు ధ్వంసం చేయడంతో వారి కార్యకలాపాలకు, నిర్వ హణకు ఆటకాయం ఏర్పడుతుందని అన్నారు. 2026 మార్చి నాటికి మావో యిస్టులను పూర్తిగా అంతం చేయాలనే లక్ష్యంతో భద్రతా బలగాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయని తెలిపారు.

# తెలంగాణ స్టేట్ లెవెల్ కరాటే ఛాంపియన్షిప్ లో

## వాణి వివేకానంద విద్యాలయం విద్యార్థులు




వైరా నేటి శుభోదయ: తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కరాటే-కుంగ్ ఫు ఛాంపియన్షిప్ పోటీలను పాల్వంచలో నిర్వహించడం జరిగింది ఈ యొక్క పోటీలలో ఏ బి ఎస్ కే ఓ, చోటా ఖాన్ కరాటే అకాడమీ వైరా విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారు రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్షిప్ లో ఎస్. ఉమేష్ తేజ సిల్వర్ మెడల్ పి.శేఖర్ గోల్డ్ మరియు సిల్వర్ మెడల్ జి. కోమలి ఫైటింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ భువన్ కుమార్ ఫైటింగ్ విభాగంలో బ్రౌన్ మెడల్, దుర్గ సిల్వర్



మరియు బ్రౌన్ మెడల్ సాధించారు వీరందరూ కూడా వాణి వివేకానంద విద్యాలయం విద్యార్థులు కావడం మాకెంతో సంతోషకరమని పాఠశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ చుండూరి కోటేశ్వరావుసార్,వాణి మేడం తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు క్రీడల విభాగంలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని మా విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మెడల్ సాధించడం మాకు ఎంతో గర్వకారణం అని వారు తెలియజేశారు అనంతరం విద్యార్థులకు మెడల్స్ అందించారు ప్రతిభ కనపరచిన విద్యార్థులను మరియు చోటా ఖాన్ అకాడమీ ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కన్వీనర్ గింజుపల్లి జనార్ధన్, పీఈటి చారి, అప్సో ఆర్గనైజర్ రఘు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పంచాయతీ సిబ్బందికి ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ల పంపిణి

## పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయకుమార్




**అవనిగడ్డ, డిసెంబర్ 22 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ): పులిగడ్డ గ్రామపంచాయతీ నందు పనిచేయుచున్న కాంట్రాక్ట్ సిబ్బంది మరియు గ్రీన్ అంబాసిడర్స్ కు ముందుగా పంచాయతీ ప్రెసిడెంట్ దాసరి విజయ్ కుమార్ లైఫ్ ఇన్సూరెన్స్ పట్ల అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలో పనిచేస్తున్న కాంట్రాక్టు సిబ్బందికి అనుకోకుండా ఏమైనా ప్రమాదం జరిగినప్పుడు ఆ కుటుంబాలకు భరోసా అనేది ఉండాలని అది కేవలం ఇన్సూరెన్స్ తో మాత్రమే సాధ్యపడుతుందని అన్నారు. సిబ్బంది పనిచేసే సమయంలో ఎటువంటి ప్రమాదానికి గురైనా తక్షణమే ఇన్సూరెన్స్ ద్వారా మెరుగైన వైద్యం కోసం ఉపయోగపడుతుందన్నారు. అలాగే ప్రమాదవశాత్తు ప్రాణనష్టం జరిగినా ఇన్సూరెన్స్ వచ్చి ఆదుకుంటుందన్నారు.గ్రామపంచాయతీ తరుపున వారికి 10 లక్షల రూపాయలు బజాజ్ జనరల్ లైఫ్ ఇన్సూరెన్స్ చేయించామన్నారు. మానవతా దృక్పథంతో తమకు 10లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ కట్టినందుకు సిబ్బంది పంచాయతీ సర్పంచ్ విజయకుమార్, ఈ.ఓ అనితకు ధన్యవాదాలు తెలిపారు.. ఈవిధంగా కట్టిన ఇన్సూరెన్స్ ని గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ దాసరి విజయ్ కుమార్,ఈవో బి. అనిత,ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు చేతుల మీదగా ఇన్సూరెన్స్ సర్టిఫికేట్ లను సిబ్బందికి అందజేశారు.**

# కొలువు దీరిన పంచాయతీ పాలకవర్గాలు

## ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్ లు



ముదిగొండ, నేటి శుభోదయ ::: ముదిగొండ మండల పరిధిలోని 25 గ్రామ పంచాయతీల్లో సోమవారం పంచాయతీ పాలకవర్గాలు కొలువు దీరాయి. సోమవారం ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు మండలం లో ఉన్న సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో పంచాయతీల్లో నూతన పాలకవర్గ సభ్యులు కొలువు దీరినారు. పాలక వర్గం సభ్యులను స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు ప్రమాణ స్వీకారం చేయించారు. పమ్మి గ్రామం లో సర్పంచ్ వడ్డే మాధవరావు పాలకవర్గం, వల్లభి గ్రామం లో సర్పంచ్ బిచ్చాల బిక్షం పాలకవర్గం, బాణాపురం గ్రామం లో సర్పంచ్ తెజావత్ సంధ్యా నాయక్ పాలకవర్గం, మల్లన్న పాలెం గ్రామం లో సర్పంచ్ కోలేటి వెంకటేశ్వరరావు పాలకవర్గం, న్యూ లక్ష్మి పురం గ్రామం లో సర్పంచ్ సలీమా ఖాసిం బాబు పాలకవర్గం గంధసిరి గ్రామం లో సర్పంచ్ మల్లెల రామారావు పాలకవర్గం, కమలాపురం గ్రామం లో సర్పంచ్ పందిరి అంజయ్య పాలకవర్గం తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏలూరి హనుమంతరావు, వల్లూరి భద్రారెడ్డి, షేక్ సోందుమియా, ఉప సర్పంచ్ పంజాల రాజేష్, పూర్ణ చందర్ రావు, కార్యదర్శి రాధిక తదితరులు పాల్గొన్నారు.

# సర్వజ్ఞలో ఘనంగా 'జాతీయ గణిత దినోత్సవం'




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల వీడీఓస్ కాలనీలోని ప్రముఖ విద్యాసంస్థ సర్వజ్ఞ పాఠశాలలో 'జాతీయ గణిత దినోత్సవ' వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పాఠశాల గణిత విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో మ్యాథ్స్ ఎక్స్పో, గణిత కళాకృతులు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన గణిత నమూనాలు, ప్రాజెక్టులు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ గణితం పట్ల ఆసక్తి పెంచుకోవాలి, ప్రపంచ గణిత శాస్త్ర రంగంలో రామానుజన్ వేసిన ముద్ర చెరిపివేయలేనిదని కొనియాడారు. మన నిత్యజీవితంలో గణితం ఒక భాగమని, విద్యార్థులు గణితాన్ని భయం లేని సబ్జెక్టుగా కాకుండా, ఇష్టపడి చదవాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ నీలిమ మాట్లాడుతూ భారత ప్రభుత్వం 2012లో అధికారికంగా ప్రకటించింది, 2011లో రామానుజన్ 125వ జయంతి సందర్భంగా ప్రధాని మన్మోహన్ సింగ్ దీనిని ప్రకటించారు. ఈ రోజున, గణితం కేవలం పాఠ్యాంశం కాదని, అది సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలను పెంచుతుందని, రోజువారీ జీవితంలో, సైన్స్, కళ వంటి అన్ని రంగాలలో కీలకమని,గణితంలో ఉన్న సూత్రాలను, చిక్కుముడులను ఛేదించడం ద్వారా మెదడుకు పదును పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్ , ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్త ఉపాధి బిల్లుకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు



యాడికి డిసెంబర్ 22 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, కొత్త బిల్లును ఉపసంహరించాలని,కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలపై రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా స్పందించాలని ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో సోమవారం డిమాండ్ చేశారు.ముందుగా మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి జీవో కాపీలను దగ్ధం చేశారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధి హామీ కూలీలకు అన్యాయం జరుగుతోందని రాష్ట్రవ్యాప్తంగా విపక్షాలు కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేశారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి, "వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ , మిషన్ అజీవిక గ్రామీణ్" అనే కొత్త బిల్లును తెచ్చిందని ఆరోపిస్తున్నారు. ఈ కొత్త బిల్లుతో ఉపాధి హామీ కూలీలకు లాభం ఏమి ఉండదని, సగటు వేతనం 240 రూపాయలకు తగ్గించడంతో పాటు పని దినాల హామీ బలహీనపడుతోందని విమర్శించారు. రాష్ట్రాలపై ఆర్థిక భారం పెంచే విధంగా కేంద్రం చర్యలు తీసుకువెళ్తోందని, ఇప్పటికే రాష్ట్రానికి ప్రతి ఏడాది దాదాపు 10 వేల కోట్ల వ్యయం అవసరమయ్యే పరిస్థితుల్లో ఈ నిర్ణయాలు ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయాలు, నిపుణుల సూచనలు తీసుకోకుండా ఈ బిల్లును ఆమోదించడం ప్రజాస్వామ్య విధానాలకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. తక్షణమే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ ప్రతాపరెడ్డి కు అందజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బషీర్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ సిపిఐ నాయకులు గరిడీ శివన్న, నబి రసూల్ , రామ సుబ్బారెడ్డి , శ్రీనివాసులు,పెద్దరాజు సిపిఎం నాయకులు మాయకుంట్ల మోహన్, మామిళ్ళ నారాయణ స్వామి పాల్గొన్నారు

# పండగ వాతావరణంలో సర్పంచుల

## ప్రమాణ స్వీకారం . - సర్పంచ్ అనే నేను.....



ఏన్కూర్, నేటి శుభోదయం:: సర్పంచుల పాలన మొదలైంది. స్పెషల్ అధికారుల పాలన సోమవారంతో ముగిసింది. కొత్త పాలక వర్గాలు కొలువు తీరాయి. ప్రజల చేత ఎన్నుకున్న సర్పంచులు, ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్ లు గా సోమవారం ఆయా గ్రామాలలో ప్రమాణ స్వీకారం చేశారు. ఏన్కూర్ మండల వ్యాప్తంగా 21 గ్రామపంచాయతీ ల నూతన సర్పంచులు పదవి బాధ్యతలు చేపట్టారు. సోమవారం ఉదయం 10:30 నిమిషాలకు పంచాయతీ సెక్రటరీ లు ప్రమాణ స్వీకార ఉత్సవాన్ని నూతన సర్పంచుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు





నూతన సర్పంచుల కు ఘన స్వాగతం పలికారు. వివిధ గ్రామాల నూతన సర్పంచులు ఊరేగింపు గా బయలుదేరి ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యారు. వివిధ గ్రామాలలో ప్రమాణ స్వీకారోత్సవ సంబరాలు అంబరాన్ని అంటాయి. ప్రమాణ స్వీకారం అనంతరం ప్రమాణ పత్రంపై నూతన సర్పంచులు సంతకాలు చేశారు. నూతన సర్పంచుల కు వివిధ గ్రామాల ప్రజలు శుభాకాంక్షలు తెలుపుతూ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

# స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



యాడికి డిసెంబర్ 22 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: మండల కేంద్రములోని స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ లో సోమవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల మేనేజ్ మెంట్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మేనేజ్ మెంట్ నాగేంద్ర,రంగ, ఇలాహి లు మాట్లాడుతూ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించు కొని జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించుకుంటు న్నామని తెలిపారు. గణితానికి శ్రీనివాస రామానుజన్ అందించిన సేవలను కొనియాడారు.రామానూజన్ నంబర్ 1729 ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శశి నేత్ర, నాగరత్న, రాణి, కుమారి, క్రిష్ణవేణి,జ్ఞానేశ్వరీ, సుమాంజలి, రూప,అమరావతి,మల్లిక,పరమేష్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు..

# రీకౌంటింగ్ జరపాలి..

## శ్రీరామ్ గిరి కాంగ్రెస్ పార్టీ నాయకుల డిమాండ్.



ఏన్కూర్, నేటి శుభోదయం:: ఏన్కూర్ మండల పరిధిలోని శ్రీ రామగిరి గ్రామపంచాయతీ ఎన్నికల్లో అనేక అవకతవకలు జరిగినట్లు తనపై పోటీ చేసిన అభ్యర్థి గెలుపు పై అనేక అనుమానాలు ఉన్నట్లు కాంగ్రెస్



పార్టీకి చెందిన సర్పంచ్ అభ్యర్థి బండ్ల అంజమ్మ నిరసన వ్యక్తం చేస్తూ ఏన్కూర్ తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు కు వినతి పత్రాన్ని అందజేశారు. తక్షణమే రీకౌంటింగ్ చేసి తగిన న్యాయం చేయాలని కౌంటింగ్ సమయంలో కరెంటు పోవటమే అనేక అనుమానాలకు తావిస్తుంది అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి నవీన్ ,నల్లమల శివకుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కవిత్వంలో యాభై వసంతాలు పూర్తిచేసుకున్న

## "వసుధ "కు "సినీ ప్రేమికుల అభినందనలు



గుడివాడ, డిసెంబర్ 22 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ): "ఏభై ఏళ్లుగా కవి వసుధ బసవేశ్వర రావు నిరాటంకంగా కవితలు కథలు గేయాలు వ్యాసాలు, సంపాదకీయ లేఖలు, సినిమా విశ్లేషణ వ్యాసాలు,లఘు చిత్రాలకు రచనలు చేయడం తో పాటు పలు దినపత్రికలకు పాత్రికేయుడుగానూ సేవలందించడం, గ్రంథాలను ప్రచురించడం,కొత్త కవులను ప్రోత్సహించడం అభినందనీయమని ప్రముఖ విద్యావేత్త, సినిరాజకీయ సామాజిక విశ్లేషకులు ప్రొఫెసర్ డాక్టర్ దోగిపర్తి సుబ్రహ్మణ్యం అన్నారు. గుంటూరులో జరిగిన సినీప్రేమికుల విశ్లేషకుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. ఈ సిని ప్రేమికుల విశ్లేషకుల ఆత్మీయ సమ్మేళనం లో వివిధ ప్రాంతాల నుంచి పెక్కు మంది తెలుగు సినిమా ప్రేమికులు ఉదయ్ కుమార్ (ఒంగోలు), రెడ్డప్ప రెడ్డి (తిరుపతి ), సూతాపల్లి వెంకట ప్రసాద్ ( భీమడోలు ) కృష్ణ యామిని (గుంటూరు ) తదితరులు ప్రసంగిస్తూ వసుధ పేస్ బుక్ మాధ్యమంలో రాసిన సినిమా విశ్లేషణ లు ఎంతోమందిని ఆకట్టు కుంటున్నాయన్నారు.తొలుత వసుధను సత్కరించారు.తనను సత్కరించిన సదస్సుకు కృతజ్ఞతలు తెలిపారు. బాల్యం నుంచే తనకు సినిమాల పట్ల వున్న ఆసక్తి, సాహిత్య రచనాభిలాషల కారణంగా ఈ విశ్లేషణ వ్యాసాలు రాయగలిగాన్నారు.

# జాతీయస్థాయి అండర్ 17 బీచ్ వాలీబాల్ పోటీలకు ఎంపికైన గాడాల విద్యార్థిని 'ములగలేటి రోజిలి' కు అభినందనల వెల్లువ..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం గాడాల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ నందు పదవ తరగతి చదువుతున్న ములగలేటి



రోజిలి (తండ్రి రాజు) ఈ నెల 19 నుండి 20 వరకు గుంటూరు జిల్లా బాపట్ల దగ్గర సూర్యలంక బీచ్ నందు జరిగిన రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ (స్కూల్ గేమ్స్ అండర్ 17 బాలికల విభాగం)లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రం తరపున నేషనల్ స్థాయికి ఎంపిక ఎంపికైంది. జనవరి నెల లో వెస్ట్ బెంగాల్ నందు జరిగే నేషనల్ స్థాయి బీచ్ వాలీబాల్ పోటీలో పాల్గొననుంది. క్రీడాకారిణి తో పాటు శిక్షణ ఇచ్చినటువంటి వ్యాయామ ఉపాధ్యాయులైనటువంటి కె.వి.సత్యనారాయణ రావుని జిల్లా విద్యాశాఖ అధికారి అయినటువంటి కె. వాసుదేవరావు. కోరుకొండ మండల విద్యాశాఖ అధికారి కుశలవ దొర, ఎంఈఓ 2 సుజాతలు అభినందించారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.బి.ఎస్. శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం. స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ కర్రి రమేష్. గ్రామ పెద్దలు అయినటువంటి అడ్డాల శివ చక్రవర్తి, పడాల పాండు, జాకబ్ రాజు విద్యార్థిని ములగలేటి రోజిలికి అభినందనలు తెలియజేశారు.

# శ్రీరాంపురం బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సి.ఎం.ఆర్.ఎఫ్) చెక్కులను అందజేసిన రూడా చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షులు 'బొడ్డు'



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె): రాజమహేంద్రవరం 'రుడా' చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాజనగరం నియోజకవర్గ ఇన్చార్జి, టిడిపి జిల్లా అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి సిఫార్సుతో రాజానగరం మండలంలో వివిధ గ్రామాలకు చెందిన పలువురు బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం అందజేశారు. రాజనగరం మండలం శ్రీరాంపురం తదితర గ్రామాలకు చెందిన అధికారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను వెంకటరమణ చౌదరి అందించారు. అలాగే మండలంలోని ఇంకా పలువురు బాధితులకు చెక్కులను ఆయన స్వయంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అవసరంలో ఉన్నవారికి ప్రభుత్వ సహాయాన్ని అందించడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు తనకాల నాగేశ్వరరావు, గంగిశెట్టి చంటిబాబు, కోర్పు బుజ్జి, మాతా ప్రభ తదితరులు పాల్గొన్నారు.



# అర్హతకు మించిన వైద్యం

## గాయత్రి హాస్పిటల్ ను సీజ్ చేసాం.

## డీ ఎం హెచ్వో డాక్టర్ రామారావు వెల్లడి.






ఏన్కూరు, నేటి శుభోదయం:: ఏన్కూర్ మండల కేంద్రంలోని గాయత్రి ఆసుపత్రినిసోమవారం డి ఎం హెచ్ ఓ డాక్టర్ డి. రామారావు తనిఖీ చేశారు. అనంతరం సీజ్ చేశారు. ఈ సందర్భంగా డి.డాక్టర్ రామారావు మాట్లాడుతూ... గాయత్రి ఆసుపత్రికి చెందిన నరేష్ ఆర్.ఎం.పి అర్హతకు మించిన వైద్యం చేస్తున్నారని ఈ ఆసుపత్రి ఎస్టాబ్లిష్మెంట్ చట్టం కింద రిజిస్టర్ కాలేదని, ఒక ఎంబీబీఎస్ డాక్టర్ లాగా వైద్యం చేయడం చట్టరీత్యా నేరమని ఆయన తెలిపారు. అర్హత లేని వైద్యం చేయటం వల్ల ప్రజల ఆరోగ్యానికి హానికరమని డిఎంహెచ్ఓ పేర్కొన్నారు. గాయత్రి హాస్పిటల్ కి సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అనధికార వైద్యులపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అనుమతి పొందిన వైద్యుల దగ్గరే మాత్రమే చికిత్స చేయించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రదీప్ డిప్యూటీ డి ఎం హెచ్వో, డాక్టర్ ప్రతాప్ సంపత్ కుమార్, ఏన్కూరు ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ బి రాములు, కె. రవి కృష్ణ, ఏన్కూర్ ఆర్ ఐ శ్రీనివాసరావు, పుష్పవతి, సిహెచ్ శ్రీనివాసరావు, తిరుమల రావు, సందీప్, హెడ్ కానిస్టేబుల్ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు

## ఎథిక్ అకాడమీలో ఘనంగా రామానుజన్ పుట్టినరోజు వేడుకలు




మంచిర్యాల డిసెంబర్ 22, నేటి శుభోదయ బ్యూరో: ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు (డిసెంబర్ 22) సందర్భంగా దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా మంచిర్యాల పట్టణంలోని జన్మభూమి నగర్ ఎథిక్ అకాడమీ స్కూల్ లో 2025 సంవత్సరంలో జాతీయ గణిత దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎథిక్ అకాడమీ డైరెక్టర్ చరణ్ రెడ్డి మాట్లాడుతూ.. "శ్రీనివాస రామానుజన్ జీవితం ప్రతి చిన్నారిలో దాగి ఉన్న ప్రతిభకు స్ఫూర్తి అని గణితం భయపడే విషయం కాదని, ఆలోచనను పెంచే శక్తివంతమైన సాధనం.. ముఖ్యంగా ప్రీ-ప్రైమరీ దశలో గణితాన్ని ఆనందంగా పరిచయం చేస్తే పిల్లల్లో తార్కిక ఆలోచనతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుంది" అని తెలిపారు. అలాగే ఎథిక్ అకాడమీలో గణిత విద్యను ఆటలు, అనుభవాలు, సహజ కార్యకలాపాల ద్వారా నేర్పిస్తున్నామని, దీని వల్ల పిల్లలు చిన్న వయసులోనే సంఖ్యలతో స్నేహం పెంచుకుంటారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడటానికి ఉపాధ్యాయుల కృషి, సిబ్బంది సమన్వయం మరియు తల్లిదండ్రుల సహకారం ఎంతో తోడ్పడిందని ఆయన తెలిపారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం, చిన్న వయసులోనే గణితంపై ఆసక్తిని పెంపొందించాలనే ఎథిక్ అకాడమీ లక్ష్యాన్ని స్పష్టంగా ప్రతిబింబించింది అని నిర్వాహకులు తెలిపారు. ప్రీ-ప్రైమరీ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన యాక్టివిటీ బేస్డ్ గణిత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. సంఖ్యలు, ఆకారాలు, లెక్కల ద్వారా చిన్నారుల్లో గణితంపై ఆసక్తిని పెంపొందించే విధంగా ఈ కార్యక్రమాలు రూపొందించబడగా, అవి పిల్లలను ఎంతో ఆకట్టుకున్నాయి. గణితం ప్రాముఖ్యతను, రామానుజన్ జీవితాన్ని, ఆయన గణిత సూత్రాలను విద్యార్థులకు వివరిస్తూ, గణితం పట్ల ఆసక్తిని పెంచేలా వివిధ కార్యక్రమాలు నిర్వహించమని తెలిపారు..ఈ కార్యక్రమంలో ఎథిక్ అకాడమీ డైరెక్టర్ చరణ్ రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మి రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు..

## డిప్యూటీ డియం-హెచ్ ఓ పుల్లయ్య అవినీతి పై జరిగిన విచారణ రిపోర్ట్ ను బహిర్గతం చెయ్యాలి..

### ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు డిమాండ్

### అధికారాన్ని అడ్డం పెట్టుకొని డాక్టర్లపై వేధింపులు గురి చేస్తూ, నియంతల వ్యవహరిస్తున్న డాక్టర్ పుల్లయ్యని తక్షణమే సస్పెండ్ చేయా

### పుల్లయ్య వ్యవహార శైలిపై అన్ని ఆధారాలతో డాక్టర్లు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన ఎందుకు పట్టించుకోవడం లేదు...

### ఏజెన్సీలో వైద్య వ్యవస్థని భ్రష్టు పట్టిస్తున్న డాక్టర్ పుల్లయ్య పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ పుల్లయ్య వేధింపులు, అక్రమాలు అవినీతి, అధికార దుర్వినియోగం వలన తీవ్రమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నామని చింతూరు ఐటీడీఏ పరిధిలోని 10 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యులు పత్రిక ప్రకటన విడుదల చేసిన అనంతరం విచారణ చేపట్టిన అధికారులు డాక్టర్ పుల్లయ్య పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ప్రశ్నించారు. ఏజెన్సీలో గిరిజనులకు అందే అంతంత మాత్రం వైద్యం కూడా పుల్లయ్య లాంటి వారి వలన అందకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పదిమంది డాక్టర్లు కంప్లైంట్ చేసిన అనంతరం విచారణ చేపట్టిన అధికారులు, విచారణ రిపోర్టును ఎందుకు బహిర్గతం మహి గతం చేయడం లేదంటూ ప్రశ్నించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని నియంతల వ్యవహరిస్తూ డాక్టర్లను వేధింపులకు గురి చేస్తున్న డాక్టర్ పుల్లయ్యను తక్షణమే సస్పెండ్ చేయాలని లోతా రామారావు డిమాండ్ చేశారు. ఏజెన్సీలో గిరిజనులకు వైద్య సేవకు ముందుకు వస్తున్న డాక్టర్లపై వేధింపులకు గురి చేస్తే , కొందరు వేధింపులు తట్టుకోలేక బదిలీ అయ్యారనీ, ఇటువంటి నేపథ్యంలో ఏజెన్సీలో గిరిజనులకు వైద్యం అందరిని ద్రాక్ష గానే ఉంటుందని అన్నారు. ఇప్పటికే గిరిజనులకు అంతంతమాత్రంగా అందే వైద్యం ఇటువంటి అధికారి పర్యవేక్షణలో ఉండటం దురదృష్టకరమన్నారు. డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ పుల్లయ్య తన పదవిని అడ్డం పెట్టుకొని ఏజెన్సీ లో ఉన్న ఆర్ఎంపీలను, డాక్టర్లను బెదిరిస్తూ పేషెంట్ రిఫరలు తన ప్రైవేట్ క్లినిక్ కి తరలిస్తూ వ్యాపారం చేసుకుంటున్నారని లోతా రామారావు అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు విచారణలో వెలుగు చూసిన అంశాలను బహిరంగపరచాలని, అలాగే డాక్టర్ పుల్లయ్య పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.

## ఘనంగా గుడ్‌న్యూస్‌లో సెమీక్రిస్మస్ వేడుకలు



ఏన్కూర్ , నేటి శుభోదయం:: తూతక లింగన్నపేట గుడ్‌న్యూస్ హైస్కూల్‌లో సెమీక్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆర్‌సీఎం చర్చి ఫాదర్ జయరాజు, ఉపాధ్యాయులు కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. క్రీస్తు జననం నాటిక ప్రదర్శించి ఆకట్టుకున్నారు. పాఠశాల విద్యార్థులు పేద వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపీరియర్ సిస్టర్ రత్న, హెచ్ఎం సిస్టర్ అమల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## గడ్డం వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల డిసెంబర్ 22, నేటి శుభోదయ బ్యూరో: పెద్దపల్లి పార్లమెంట్ స్థానం నుండి లోక్ సభ సభ్యుడిగా గడ్డం వెంకటస్వామి అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన గడ్డం వెంకటస్వామి వర్ధంతి వేడుకలలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా యువజన క్రీడా సేవల శాఖ అధికారి హనుమంత రెడ్డి లతో కలిసి గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడిగా గడ్డం వెంకటస్వామి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. మహనీయులు ఆచరించిన మార్గాన్ని అనుసరిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల డిసెంబర్ 22, నేటి శుభోదయ బ్యూరో: జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు లో చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి, క్రిటికల్ కేర్ విభాగం నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను మరింత అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం 129.25 కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయల వ్యయంతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు మరింత చేరువలో వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా ప్రభుత్వ వైద్య కళాశాల ద్వారా వైద్యులు, సిబ్బంది సంఖ్య పెంపొందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి, క్రిటికల్ కేర్ విభాగం నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంతకుముందు పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను పరిశీలించారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక చేయూత అందించి మహిళలు ఆర్థిక స్వావలంబన పొందే విధంగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. మహిళా భవన్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడాలి

### ఎమ్మెల్యే కోవాలక్ష్మి




ఆసిఫాబాద్ డిసెంబర్ 22, నేటి శుభోదయ బ్యూరో: పంచాయతీల్లో పాలకవర్గం బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ అభివృద్ధి ,సంక్షేమం కోసం పాటుపడాలని ఎమ్మెల్యే కోవాలక్ష్మి అన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఆసిఫాబాద్ మండలం రాజంపేట,గుండి, కౌటగూడ గ్రామ పంచాయతీలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, బుర్స పోచయ్య, జాబరి రవీందర్, కుడిమేత స్వప్న-లక్ష్మి నారాయణ ఉప సర్పంచులు మడవి లక్ష్మి, %ఎష్ట్ర%. సంతోష్, భీమయ్య వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవలక్ష్మి మాట్లాడుతూ నూతన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ చిలువ

## ఛత్తీస్గఢ్ ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే 'బత్తుల'..

### టిడిపి జిల్లా అధ్యక్షులు 'బొడ్డు'...



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె): ఛత్తీస్గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయికి రాజ మహేంద్రవరం విమానాశ్రయంలో నాయకులు స్వాగతం పలికారు. అదివారం రాజమహేంద్రవరంలో వాజ్పేయి విగ్రహావిష్కరణకు విచ్చేసిన ఆయన ముందుగా విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో ఛత్తీస్గఢ్ ముఖ్యమంత్రిని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, 'రుడా'ఛైర్మన్, టిడిపి జిల్లా అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, బిజెపి సీనియర్ నేత నీరుకొండ వీరన్న చౌదరి, జనసేన పార్టీ నాయకులు, వై శ్రీనివాస్, డాక్టర్ అదపా శ్రీనివాస్, నాతి పాము దొరబాబు, తదితరులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ చతిస్గడ్ ముఖ్యమంత్రికి శాలువ కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.



## కాంగ్రెస్ హయాంలోని మహిళాభివృద్ధి

### కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు కొప్పుల ప్రభావతి రెడ్డి.



ఏన్కూర్, నేటి శుభోదయం:: కాంగ్రెస్ హయాంలోనే మహిళలు అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని ఆ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు కొప్పుల ప్రభావతిరెడ్డి అన్నారు. మహిళలతో కలిసి సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఏన్కూరు మండల పరిధిలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన 20 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా రుణసాయం కల్పిస్తుందని, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లోనూ ప్రాధన్యత కల్పిస్తుందన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన ఉద్యోగ ప్రకటనల్లో వేలాది మంది మహిళలు ఉన్నత ఉద్యోగాలు పొందారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రభావతిరెడ్డిని మహిళలు సన్మానించారు. అనంతరం కాంగ్రెస్ పాటలకు కోలాట నృత్యాలు చేశారు.

## వైసిపి ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఓర్వలేక అక్రమ కేసులు



విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్): తిరువూరు నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైసీపీ ఆధ్వర్యంలో సోషల్ మీడియా వారియర్స్ నిర్వహించిన రక్తదాన శిభిరం పై అక్రమ కేసులు బనాయించటం అప్రజా స్వామ్యం అని ప్రజలందరూ గమనిస్తున్నారని అసలు ప్రజాస్వామ్యం ఎటుపోతుంది అంటూ రక్తదానం చెయ్యటం వలన ఎందరో పేద ప్రజలకు మేలు చేకూర్చే కార్యక్రమంగా మా ప్రియతమ నేత మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా అన్ని అనుమతులతోనే సోషల్ మీడియా వారియర్స్ ద్వారా ఎవరికీ ఇబ్బంది కలుగకుండా ప్రభుత్వం ఆసుపత్రి యొక్క పై అంతస్తులో కాళీగా ఉన్న స్థలాన్ని వినియోగించటం దాని ద్వారా కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనటం చూసి ఈ విజయాన్ని ఓర్వలేక కార్యక్రమ విజయం వైసీపీ ఇంచార్జి అయిన స్వామీదాసుకి క్రీర్తి ప్రతిష్టలు చేకూరాతాని అని ఈ కార్యక్రమానికి సహకరించిన సోషల్ మీడియా వారియర్స్ కి ఎక్కడ మంచి పేరు వస్తుందో అని ఈర్శ్యతో కక్ష కట్టి అవినీతి కేసులు బనాయించటం జరిగిందని అక్కడ ఉన్న వాస్తవాన్ని వక్ర మార్గానికి మల్లించటానికే ఈ అక్రమ కేసులు అని రక్తదాన శిబిరానికి అనుమతులు లేనట్టులైతే అదే రోజు అడ్డుకొని పోలీస్ వారి ద్వారా అపి ఉండాలి కదా అలా కాకుండా కార్యక్రమం జరిగిన మరుసటి రోజు దీన్ని వక్రీకరించే ప్రయత్నంగా కేసులు పెట్టటం యొక్క భావం స్పోష్టంగా ప్రజలకు అర్ధం అయ్యిందని ఈ విషయం పై విస్సన్నపేట వైసీపీ నాయకులు మీడియా సమావేశంలో ముక్త కంఠంతో ఖండిస్తున్నామని స్థానిక వైసీపీ పట్టణ అధ్యక్షులు నెక్కళపు కుటుంబరావు అన్నారు ఈ సమావేశంలో టౌన్ పార్టీ అధ్యక్షులు నెక్కలపు కుటుంబరావు,ఎంపీపీ గద్దల మల్లయ్య,గ్రామ సర్పంచ్ సదుపాటి నాగమల్లేశ్వరి దంపతులు,జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి సిరసాని ప్రకాష్(సీనియర్ లాయర్),జిల్లా అధికార ప్రతినిధి ముంగా జయరాజు, రాష్ట్ర సోషల్ మీడియా సెక్రటరీ కోపల్లి జైకర్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లెపాం లక్ష్మయ్య,వైస్ ఎంపీపీ రెడ్డి శ్రీనివాసరావు,వార్డు మెంబర్ పిల్లి రాజేష్,చిన్నప్ప తదితర వైసీపీ నాయకులు కార్యకర్తలు వైసీపీ అభిమానులు పాల్గొన్నారు.

## హేట్ స్పీచ్ నిషేధంపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూల నిర్ణయం అభినందనీయం



### - జేయు హెచ్ రాష్ట్ర కమిటీ

ఖమ్మం , నేటి శుభోదయ ::: తరచుగా గత దశాబ్ద కాలం నుండి దేశంలో హేట్ స్పీచ్ కలిగిస్తున్న దుష్పరి ణాలు , సామాజిక ఆందోళన నేపథ్యంలో ఇటీవల కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం దీనిపై నిషేధం విధించిందని , ఇదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా నిషేధం విధించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించగా ఆయన సానుకూల నిర్ణయం తీసుకోవడం పట్ల జమియత్ ఉలేమా ఏ హింద్ ( జి యు హెచ్ ) రాష్ట్ర అధ్యక్షులు మౌలానా సయ్యద్ షా ఎసానోద్దీన్ ఖా స్మి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాఫిజ్ పీర్ ఖలీక్ అహ్మద్ సాబిర్ లు హర్షం ప్రకటిస్తూ , నిర్ణయాన్ని స్వాగతించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత రాష్ట్ర అధ్యక్షులు హాఫిజ్ పీర్ షబ్బీర్ అహ్మద్ ఈ హేట్ స్పీచ్ నిషేధంపై నిరంతరం పోరాటం చేశారని , నేడు అది ఫలించడం జరగనున్న సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. హేట్ స్పీచ్ మతాల మధ్య ,వర్గాల మధ్య, మనుషుల మధ్య కలహాలకు కారణంగా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై నిషేధం విధించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన హేట్ స్పీచ్ నిషేధం మార్గం సమాజంలో మతసామరస్యానికి దారి తీస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జే యు హెచ్ సెంట్రల్ కమిటీ దీనిపై పోరాటం చేస్తూ వచ్చిందని , పార్లమెంట్లో కూడా దీనిపై నిషేధం విధించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రకటించారు.



## చైనా మాంజా అమ్మినా-వినియోగించినా క్రిమినల్ కేసులు.....

### నేరేడ్మెట్ పరిధిలో కైట్ షాపుల తనిఖీలు: ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్.....



నేరెడ్ మెట్, డిసెంబర్ 22:**(నేటి శుభోదయ):** చైనా మాంజాలను అమ్మిన కొనుగోలు చేసిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్ హెచ్చరించారు. రాబోయే సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కైట్ షాపులను పోలీసులు సోమవారం తనిఖీ లు చేశారు. చైనా మాంజా అమ్మకాలు, వినియోగం పూర్తిగా నిషేధమని, ఉల్లంఘించిన వారిపై కొత్త బీఎన్ఎస్ సెక్షన్లతో పాటు స్పెషల్ - లోకల్ లాజ్‌లోని పర్యావరణ చట్టాల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్ హెచ్చరించారు. చైనా మాంజా వలన గతంలో పలువురు తీవ్ర గాయాలపాలవడమే కాకుండా, వాహనదారుల మెడలకు చుట్టుకుని ప్రమాదాలు చోటుచేసుకున్నాయని తెలిపారు. అలాగే చెట్లు, విద్యుత్ తీగలపై వేలాడే మాంజాలో పక్షులు చిక్కుకుని మరణిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రకృతి సమతుల్యతను కాపాడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చైనా మాంజాను నిషేధించిందని స్పష్టం చేశారు. నేరేడ్మెట్ పరిధిలో ఎక్కడైనా చైనా మాంజా అమ్మకాలు లేదా వినియోగం జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను ఇన్స్పెక్టర్ కోరారు.

## వినోభా నగర్‌లో ఘనంగా నారాయణ యాగం
# తిరుకల్యాణ మహోత్సవం
### ధనుర్మాస వేడుకల్లో భక్తుల కిటకిట....



నేరెడ్ మెట్, డిసెంబర్ 22:**(నేటి శుభోదయ):** వినోభా నగర్‌లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయం లో ధనుర్మాసం సందర్భంగా నిత్యం నిర్వహిస్తున్న నారాయణ యాగం



భక్తిశ్రద్ధల మధ్య కొనసాగుతోంది. ఈ యాగంలో భాగంగా ఆరో రోజున, శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని తిరుకల్యాణ మహోత్సవాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండితులు ధనుర్మాస ప్రాధాన్యతను, శ్రీ వేంకటేశ్వర స్వామి-శ్రీదేవి భూదేవి సమేత తిరుకల్యాణ విశిష్టతను భక్తులకు వివరించారు. శాస్త్రోక్తంగా జరిగిన కల్యాణ కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది. ఈ వేడుకల్లో పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, జీవితకాల సభ్యులు, దాతలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ-ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేయగా, మొత్తం 300 మందికి పైగా భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ధనుర్మాసం సందర్భంగా ప్రతిరోజూ నారాయణ యాగం, తిరుప్పావై సేవలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే డిసెంబర్ 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైకుంఠ ద్వార దర్శనం, జనవరి 2న లక్ష పుష్పార్చన-కుంకుమార్చన, జనవరి 7న సంగీతగాన నివేదన, జనవరి 8న 108 దీపాలతో మంగళహారతులు, జనవరి 11న 108 గంగాలతో పాయసం నివేదన, జనవరి 12న మహా పూర్ణాహుతి, జనవరి 14న గోదా రంగనాథ స్వామి కల్యాణం, వివాహం కాని యువత కోసం వారణమాయిరం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ పవిత్ర కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

# చక్రవర్తి సుపరిచితుడే జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉద్యమించండి

### సీపీఐ జాతీయ నేత, మాజీ శాసనసభ్యులు పువ్వాడ నాగేశ్వరరావు
### జర్నలిస్టు పురోగతివాద ఉద్యమాలకు సంపూర్ణ మద్దతు అవసరం
### టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్-2843) జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి



ఖమ్మం, నేటి శుభోదయ ::: జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధన కోసం ఉద్యమాత్మకంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని, ఈ పోరాటంలో భవిష్యత్తులో తమ సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని సీపీఐ జాతీయ నేత, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ పువ్వాడ నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్-2843) జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి, జిల్లా కార్యదర్శి



నానబాల రామకృష్ణలు తమ నాయకులతో పువ్వాడ నాగేశ్వర రావును వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ నేత పువ్వాడ నాగేశ్వరరావు కొత్తగా ఎన్నిక కాబడ్డ ఖమ్మం జిల్లా టీయూడబ్ల్యూజె ఎఫ్ (హెచ్ -2843) జిల్లా నాయకత్వానికి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు పురోగతివాద ఉద్యమాలు అత్యంత కీలకమని, సంఘటిత పోరాటాల ద్వారానే శాశ్వత పరిష్కారాలు సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. వృత్తిలో భద్రత, అక్రెడిటేషన్, ఆరోగ్య భద్రత, సంక్షేమ పథకాలు, ఇళ్ల స్థలాలు వంటి అంశాలను నిర్లక్ష్యం చేయరాదని, వీటిపై నిరంతరంగా ఉద్యమాలు కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన మీడియా బలంగా ఉంటేనే సమాజం సజావుగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ పురోగతివాద దిశలో కార్యాచరణ రూపొందించి, అక్రెడిటేషన్, సంక్షేమ పథకాలు, వృత్తి భద్రత, ఇళ్ల స్థలాలు వంటి అంశాలపై క్రమబద్ధమైన ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. 'చక్రవర్తి సుపరిచితుడే'



అంటూ పువ్వాడ నాగేశ్వరరావు వ్యక్తం చేసిన ఆత్మీయత తమకు మరింత ఉత్సాహం, ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా పువ్వాడ నాగేశ్వరరావు టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తికి పూర్తి భరోసా ఇస్తూ, జర్నలిస్టుల హక్కుల పోరాటంలో తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని పునరుద్ఘాటించారు. అవసరమైన ప్రతి వేదికపై జర్నలిస్టుల సమస్యలను ప్రస్తావిస్తానని, భావజాల భేదాలు పక్కనపెట్టి జర్నలిస్టుల హక్కుల సాధన కోసం సమిష్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటానికి సీపీఐ సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఈ మర్యాదపూర్వక భేటీ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్-2843) జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్, జిల్లా ఉపాధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, మందడపు మనోహర్, వేల్పుల నాగేశ్వర రావు, టీబీజేఏ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, కార్యవర్గ సభ్యులు అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, కప్పల మధు, కందరబోయిన నాగకృష్ణ, సుదగాని కరుణాకర్, పొదిలాపు సంతోష్, ఎలుగోటి వెంకట్, గంటేల కుమార్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మల్లెల శిల్పా, నాయిని స్వాతి, వంగ పుంగమ గౌడ్, చిన్నంశెట్టి రాంబాబు, మామిడాల వీరబాబు, షేక్ సోందుమియా పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ భేటీ జర్నలిస్టు ఉద్యమాలకు కొత్త ఉత్సాహాన్ని నింపిందని, భవిష్యత్తులో జర్నలిస్టుల హక్కుల సాధన కోసం సమిష్టిగా, ఉద్యమాత్మకంగా ముందుకు సాగుతామని టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్-2843) నేతలు స్పష్టం చేశారు.

## జనం కోసం పని చేసే జర్నలిస్టులకు సమస్యలు
### ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయాలి
### తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ )
### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాయకులు



మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్22:**(నేటి శుభోదయ):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడవ మహాసభ జరిగి ఎన్నికైన నూతన కమిటి ఆధ్వర్యంలో సోమ వారం జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ని కలిసారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గుమ్మడి ప్రసాద్ జిల్లా కమిటి ని వారికి పరిచయం చేశారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పబ్బు మల్లేష్ గౌడ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై అదనపు కలెక్టర్ స్పందించారు. అన్ని రకాల సహాయ సహకారం అందింస్తామన్నారు. దీర్ఘ కాలంగా ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకపోతామన్నారు. అనంతరం జిల్లా కమిటి నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కృషి చేస్తుందని ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్స్, విద్య, ఆరోగ్య భద్రత, రిటైడ్ ఫెంక్షన్ వంటి కనీస సౌకర్యాలు కల్పన కోసం ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం పై వత్తిడి తెచ్చేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తామని అందుకు జర్నలిస్టులు అంతా కలిసి రావాలని జిల్లా కార్యదర్శి బాణావత్ రవి నాయక్ అన్నారు. మహిళా జర్నలిస్టులు రక్షణ సమస్యలు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం అందుకు తగిన భద్రత చర్యలు తీసుకోవాలని జిల్లా ఉపాధ్యక్షురాలు కుమ్మడి రోజారాణి కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ సబ్బ రాజేందర్, బాలు, జిల్లా ఉపాధ్యక్షులు రాంబాబు నరేందర్, సహాయ కార్యదర్శులు సింగం రాజు, సత్యనారయణ, సభ్యులు పాండు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, దుర్గాప్రసాద్, గుంటి సహదేవ్, రజనీకాంత్, మహేందర్, శ్రీనివాస్ తదితరు పాల్గొన్నారు.

## రామకృష్ణాపురంలో ఆకస్మిక వాహన తనిఖీ
### పత్రాలు లేని వాహనాలు సీజ్



**నేరెడ్ మెట్, డిసెంబర్ 22:(నేటి శుభోదయ): రామకృష్ణాపురంలోని బ్యాంక్ ఆఫ్ ఇండియా సమీపంలో సోమవారం సాయంత్రం పోలీసులు ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించారు. సుమారు 20 మంది పోలీస్ సిబ్బందితో చేపట్టిన ఈ తనిఖీల్లో, సరైన డాక్యుమెంట్లు లేని వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. ట్రాఫిక్ నియమాలు పాటించని వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.**

## రాజశ్రీనివాస నగర్‌లో ఆర్‌సీసీ పైప్‌లైన్‌కు చర్యలు
### కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్



నేరెడ్ మెట్, డిసెంబర్ 22:**(నేటి శుభోదయ):** గౌతమ్ నగర్ డివిజన్ సమగ్రాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కార్పొరేటర్ సునీత రాము యాదవ్ పేర్కొన్నారు. సోమవారం మిర్జాల్‌గూడలోని రాజశ్రీనివాస నగర్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ సర్కిల్ అధికారులతో కలిసి పర్యటించి, కాలనీలోని మౌలిక వసతుల సమస్యలను పరిశీలించారు. డ్రైనేజీ సమస్యలపై కాలనీవాసులు చేసిన విజ్ఞప్తి మేరకు, కాలనీలో ఆర్‌సీసీ పైప్‌లైన్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సర్కిల్ ఏఈ దివ్యజ్యోతికి సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహకారంతో గౌతమ్ నగర్ డివిజన్‌లోని అన్ని కాలనీల్లో మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, నర్సింగ్ రావు, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్ స్కూల్‌లో
### "నేషనల్ మ్యాథ్స్ డే" వేడుకలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్‌లో ప్రపంచమంతటితో జయహో భారత్ అనిపించిన ప్రపంచ గణిత మేధావి, గణిత మార్గదర్శి, భారత ముద్దు బిడ్డ శ్రీనివాస రామానుజన్ జన్మదినం సందర్భంగా జరుపుకొనే జాతీయ గణిత



దినోత్సవ వేడుకలలో భాగంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మ్యాథ్స్‌డేని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులకు శ్రీనివాస రామానుజన్ యొక్క గొప్పతనాన్ని, వారి పరిశోధనలను తెలియజేస్తూ, వారి అపారమైన మేధస్సుతో భారతదేశపు కీర్తిని ప్రపంచ



గణిత శిఖరాలపై ఎగరవేసిన గణిత మేధావి అని శ్రీనివాస రామానుజన్ అతి పేద కుటుంబంలో జన్మించి గణితంలో ఎన్నో పరిశోధనలు చేసి 32 సంవత్సరాల వయస్సులోనే ప్రపంచ గణిత మేధావిగా ఉన్నతమైన వ్యక్తిగా ఎదిగారని చెబుతూ,




రెజొనెన్స్ శ్రీనగర్‌లో గణితం పట్ల అభిరుచిని, ఆసక్తిని పెంపొందిస్తూ నూతన ఆవిష్కరణల వైపు విద్యార్థులను సిద్ధం చేస్తున్నామని తెలియజేస్తూ మ్యాథ్స్ ఇష్టంగా నేర్చుకుని పట్టు సాధించడం వలన ఇతర సబ్జెక్టులను తేలికగా నేర్చుకుంటూ కొత్త ఆవిష్కరణలు చేయుటకు పిల్లల అభివృద్ధికి ఎలా దోహదపడుతుందో చెప్పి వారిని ఉత్సాహ పరచడం జరిగినది. విద్యార్థులకు మ్యాథ్స్ ఉపాధ్యాయ బృందానికి మ్యాథ్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. స్కూల్ ఆవరణంలో విద్యార్థులు గణిత ప్రాజెక్టులు, మోడల్స్, చార్ట్స్, ఫజిల్స్ ప్రదర్శనకు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గణిత క్విజ్, ఫజిల్స్ వంటి పోటీలను నిర్వహించి గెలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను అందించి వారి నైపుణ్యాలను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండా కృష్ణవేణి, ప్రిన్సిపాల్ , అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## చావా సుగుణమ్మకు ఘన నివాళి అర్పించిన
### ఆర్ పి వి నేత సాదిక్ అలీ



**ఖమ్మం, నేటి శుభోదయ ::: అమరజీవి సిపిఐ సీనియర్ నేత చావా వెంకటేశ్వరరావు సతీమణి స్వతంత్ర సమర యోధురాలు చావా సుగుణ (90) అనారోగ్యంతో ఖమ్మంలోని కుమారుని నివాసంలో మరణించారు. భౌతిక దేహాన్ని స్వగ్రామమైన తిరుమలాయపాలెం మండలం కొక్కిరేణిలోని స్వగ్రామంలో సందర్శనార్థం ఉంచారు. విషయం తెలిసిన రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ కొక్కిరేణిలోని సుగుణమ్మ నివాసనికి వెళ్లి భౌతిక దేహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో అమర జీవి కామ్రేడ్ చావా వెంకటేశ్వరరావు అడుగుజాడల్లో నడిచారని అలాగే దళాలకు భోజన వసతి సౌకర్యాలు అందించి తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొన్నారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కుమారుడు చావా వేణు వారి కుటుంబ సభ్యులకు ఆర్పివి అధినేత ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు . రాజ్యాంగ పరిరక్షణ వేదిక తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు సయ్యద్ సైదా, పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ నజీరుద్దీన్, అల్లాభక్షి, సుభాని తదితరులు నివాళులు అర్పించారు.**

## బయ్యారం గ్రామపంచాయతీ పాలక వర్గాన్ని
## సన్మానించిన ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం 22 12 2025 సోమవారం (నేటి శుభోదయ): సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బయ్యారం గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్ల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి,నూతన సర్పంచ్ పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో బయ్యారం గ్రామ సర్పంచ్ మైస కళ్యాణి ప్రశాంత్, ఉపసర్పంచ్ మైపాల్ రెడ్డి, వార్డ్ మెంబర్లు ప్రశాంత్ , ప్రవీణ్, స్వామి, సురేందర్ శారదా, ప్రియాంక గణేష్, భవాని, ఆరోగ్యమ్మ, మరియు బయ్యారం పెద్దలు పిసిసిఎస్ డైరెక్టర్ బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి పెంటయ్య, పాపిరెడ్డి, దయానంద రెడ్డి, అనిల్ రెడ్డి, బాపురెడ్డి, కరుణాకర్ రెడ్డి, నరసింహారె,డ్డి స్పెషల్ ఆఫీసర్ సౌజన్య, ఆత్మ కమిటీ డైరెక్టర సయ్యద్ బాబా, సెక్రటరీ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గోకవరం మండలంలో పలువురిని
## పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





నేటిశుభోదయ -గోకవరం: గోకవరం మండలంలో పలువురిని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పరామర్శించారు. కామరాజు పేట గ్రామానికి చెందిన పాస్టర్ పిల్లి వరప్రసాద్ తల్లి ఇటీవల స్వర్గస్తులైనారు.సోమవారం పాస్టర్ వర ప్రసాద్ కుటుంభాన్ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బావాజీపేట టిడిపి సీనియర్ నాయకులు గొంతెన రామకృష్ణ ఇటీవల కాలంలో బైక్ మీద ప్రయాణిస్తుండగా ప్రమాదానికి గురి కావడం జరిగింది. సాయి హాస్పిటల్ లో కాలుకు ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న రామకృష్ణను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పరామర్శించి ధైర్యాన్ని నింపారు. గోకవరం గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్



చిటికల పాండు తల్లి ఇటీవల మృతి చెందారు. సోమవారం పెద్ద కార్యం కావడంతో చిటికెల పాండు కుటుంబాన్ని పరామర్శించి వారికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము, మండల కన్వీనర్ పిల్లా అర్జున సార్ధిధి (చంటిబాబు), నియోజవర్గ అభివృద్ధి కమిటీ డైరెక్టర్, క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు, జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు బత్తుల సత్తిబాబు, మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్, కామరాజుపేట సర్పంచ్ అడపా వెంకట్రావు,ఈది అశోక్ , పీర్ల వెంకటేశ్వరావు,పోసిన ప్రసాద్, రాయవరపు శ్రీనివాసరావు,బొట్టా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లింగందన లో కొలువుతీరిన నూతన పాలకవర్గం



కేశంపేట ప్రతినిధి నేటి శుభోదయ: కేశంపేట మండలం లింగందన గ్రామంలో సోమవారం నూతన పంచాయతీ పాలకవర్గం కొలువుతీరింది. సర్పంచిగా నాగిల్ల వెంకటయ్య పదవి బాధ్యతలు చేపట్టగా ఉప సర్పంచ్ గా లావణ్య తిరుపతి రెడ్డి వార్డు సభ్యులుగా గొడుగు పెద్ద రాములు శివలింగం రాజమౌళి రాధిక నాగిల్ల యాదమ్మ నాగిల్ల కృష్ణయ్య గొడుగు రాములు నాగిల్ల జంగయ్యలు ప్రమాణస్వీకారం చేశారు. ప్రత్యేక అధికారి అంగన్వాడి సూపర్వైజర్ దివ్య సింగ్, పంచాయతీ కార్యదర్శి శ్రీశైలం పాలకవర్గం చే ప్రమాణస్వీకారం చేయించారు.వర్కాల లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, లక్ష్మీ నరసింహ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎడమ రామిరెడ్డి, మాజీ సర్పంచ్ జయరాని శంకర్, మాజీ సర్పంచ్ మధుసూదన్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ గుబ్బ సుదర్శన్ గుప్తా, మాజీ ఉపసర్పంచ్ ఎడమ నరసింహారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నాగిల్ల రామస్వామి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు, బిఎస్సి లక్ష్మారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వనంపల్లి లక్ష్మారెడ్డి, పంది శ్రీనివాస్ రెడ్డి, రఘుపతిరెడ్డి, సత్యం రెడ్డి, మా పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## మాత శిశు ఆస్పత్రిలో మాక్ గ్రిల్ పై అవగాహన



మంచిర్యాల డిసెంబర్ 22, నేటి శుభోదయ బ్యూరో: తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సంచాలకులు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లాలో మాత శిశు ఆరోగ్య కేంద్రంలో మాక్ గ్రిల్ అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమర్జెన్సీలో పేషంట్లని ఎలా తీసుకురావాలి అత్యవసర పరిస్థితుల్లో రోగికి కి త్వరగా చికిత్స తో పాటు రోగినిని ఎలా తీసుకురావాలి అంబులెన్స్ నుంచి ఎలా రిసీవ్ చేసుకోవడం స్ట్రక్చర్పై ఎలా పడుకోబెట్టాలి వైద్యం ఎలా అందించాలి, జిల్లా అధికారులు సిబ్బంది కి ఉన్న పేషెంట్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని.. అలాగే ఫైర్ అయినప్పుడు మంటలను ఎలా ఆర్పాలి హాస్పిటల్ బృందం ఫైర్ ఎలా ఆర్పాలి, సిలిండర్ పిన్ ఎలా తీయాలో దానిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, అత్యవసర పరిస్థితుల్లో మనల్ని మనం కాపాడుకుంటూ పేషంట్లని ఎలా రక్షించాలి విపత్తు సమయాల్లో ఎలాంటి చర్యలు తీసుకోవాలని మాక్డ్రిల్ అవగాహన కార్యక్రమం నిర్వహించామని, జిల్లా సిబ్బంది హాస్పటల్ సిబ్బంది విపత్తు సమయంలో అందరూ సిద్ధంగా ఉండేలాగా మాక్డ్రిల్ మాక్ గ్రిల్ నిర్వహించి చూపించామని అన్నారు ఉన్నామని నిర్వహించి చూపించామని ఉన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ డిప్యూటీ సివిల్ సర్జన్ జిజిహెచ్ మంచిర్యాల, డాక్టర్ వేదవ్యాస్ డాక్టర్ భీష్మ డాక్టర్ శ్రీధర్ డాక్టర్ శ్రీమన్నారాయణ డాక్టర్ సుధాకర్ నాయక్ మరియు జిల్లా మాత శిశు సంరక్షణ కేంద్రంలోని వైద్యులు వైద్య సిబ్బంది డిపిఓ ప్రశాంతి ప్రవళిక రాజకుమార్ సుమన్ 108 అంబులెన్సు నర్సింగ్ అధికారులు బుక్కా వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి పాల్గొన్నారు. జిల్లా హెల్త్ డిపార్ట్మెంట్, హాస్పిటల్ సిబ్బంది , ఫైర్ సేఫ్టీ సిబ్బంది, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులకు అభినందనలు



వైరా నేటిశుభోదయ: వైరా మండలంలో నూతనగా ఎన్నికైన సర్పంచుల ప్రమాణ స్వీకారానికి హాజరై



వారికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ మాజీ అధ్యక్షులు పువ్వాడ దుర్గాప్రసాద్ అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ నూతనంగా గ్రామ సర్పంచులు గా ఘన విజయం సాధించిన వారికి పాలకవర్గానికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తూ రానున్న రోజుల్లో మీరంతా కష్టపడి గ్రామ అభివృద్ధి చేయాలని తద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడమే కాకుండా మీరు కూడా మంచి పేరు సంపాదించాలని ప్రజా పాలనను ప్రజలకు చేరువ చేయాలని ఈ సందర్భంగా నూతనంగా సర్పంచులుగా విజయం సాధించిన వారికి పాలకవర్గానికి ప్రత్యేకమైన అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు... ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, ముదుముంతల గంగరాజు, వైరా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, వీరంశెట్టి సీతారాములు, వేముల రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు...

## నూతన సర్పంచికి అభినందనలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు



వైరా నేటి శుభోదయ: వైరా మండలంలోని కోస్టాల గ్రామం ల్లో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ



సర్పంచ్ మంచాల విజయలక్ష్మి మరియు పాలక వర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫైడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ మాజీ చైర్మన్ సూత కాని జైపాల్, మిట్టపల్లి నాగి,దార్న శేఖర్, కట్ల సంతోష్, కట్ల నాగరాజు, ఆత్మ కమిటీ డైరెక్టర్ జాలాది రామకృష్ణ, బండారు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు

## శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యేకు పరిసరాల శుభ్రత కోసం వినతి పత్రం ఇచ్చిన ఎస్ డి బి ఐ పార్టీ నాయకులు

### వెలుగోడు ఎంపీపీ ఉర్దూ పాఠశాల పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని వినతి పత్రమును ఎమ్మెల్యేకు సమర్పించిన ఎస్ డి బి ఐ నాయకులు



నేటి శుభోదయ వెలుగోడు : వెలుగోడు పట్టణంలోని ఎంపీపీ ఉర్దూ పాఠశాల పరిసర ప్రాంతాల్లో నెలకొన్న పారిశుధ్య సమస్యలు, చెత్త పేరుకుపోవడం, కుక్కల బెడద సమస్యపై సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్ డి పి ఐ ) అసెంబ్లీ ప్రెసిడెంట్ ఆరిఫ్ హుస్సేన్ మరియు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి గౌస్ మొహిద్దీన్ అసెంబ్లీ కమిటీ సభ్యులు వినతి చేయగా, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. వెంటనే వెలుగోడు మేజర్ గ్రామపంచాయతీ సెక్రటరీ గారికి ఆ ప్రాంతంలో గ్రావెల్ తొలగించి, చెట్లు నాటి, చుట్టూ కంచ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎస్ డి పి ఐ చొరవతో ప్రజా సమస్యపై స్పందన లభించడంతో ఈ ప్రాంతం శుభ్రంగా, సురక్షితంగా మారనుందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కార్యదర్శి తౌసిఫ్ మరియు సభ్యులు మునీర్, ఫయాజ్, ఇంతియాజ్ మరియు వెలుగోడు పట్టణ నాయకులు ఇర్ఫాన్ తదితరులు పాల్గొనడం జరిగింది..

# రెవెన్యూ 'ఐక్యత'కు కలెక్టర్ ప్రశంస

### ఏకగ్రీవ ఎన్నిక ఉద్యోగుల మధ్య సమన్వయానికి నిదర్శనమని హర్షం



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఎన్నికల్లో చోటుచేసుకున్న ఏకగ్రీవ ఫలితాలు ఉద్యోగుల మధ్య ఉన్న బలమైన ఐక్యతకు, పరస్పర సమన్వయానికి నిదర్శనమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రశంసించారు. గత వారం రోజులుగా నిర్వహించిన ఎన్నికల్లో జిల్లా యూనిట్‌తో పాటు ఖమ్మం, కల్లూరు సబ్ డివిజన్లు, కలెక్టరేట్ యూనిట్లు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో నూతన పాలకవర్గ సభ్యులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల పోటీ లేకుండా ఉద్యోగులందరూ ఏకాభిప్రాయంతో కార్యవర్గాన్ని ఎన్నుకోవడం రెవెన్యూ ఉద్యోగుల్లో ఉన్న అత్యున్నత స్థాయి ఐక్యతను స్పష్టంగా చాటుతోందన్నారు. ఇదే సమన్వయాన్ని విధుల్లోనూ కొనసాగిస్తూ జిల్లాలో రెవెన్యూ సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చాలని సూచించారు. రెవెన్యూ అనేది కేవలం ఒక శాఖ మాత్రమే కాదు. ప్రభుత్వ పరిపాలన మొత్తం సజావుగా కొనసాగించబడేది రెవెన్యూ వ్యవస్థ ద్వారానే అన్నారు. ఇది ఎంతో ఒత్తిడితో కూడుకున్న వ్యవస్థ అని అలాంటి విభాగంలో పనిచేసే ఉద్యోగుల సంక్షేమమే తమ మొదటి ప్రాధాన్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఉద్యోగులు తమ సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రెవెన్యూ ఉద్యోగులకు శిక్షణ అంశంపై సంఘ బాధ్యులు చేసిన విజ్ఞప్తికి కలెక్టర్ వెంటనే సానుకూలంగా స్పందించారు. కొత్తగా ఉద్యోగంలో చేరిన సిబ్బందికి రెవెన్యూ అంశాలపై సంపూర్ణ అవగాహన, ప్రాయోగిక శిక్షణ అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీనివల్ల ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందించవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు, రెవెన్యూ ఉద్యోగులు, ఇటీవల జిల్లా కలెక్టర్‌కు వచ్చిన "బిట్స్ పిలానీ" ప్రతిష్ఠాత్మక అవార్డుకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) పద్మశ్రీలను కలిశారు. ఐక్యతతో నూతన బాధ్యతలు చేపట్టిన కార్యవర్గ సభ్యులందరికీ వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కారుమంచి శ్రీనివాసరావు, రాష్ట్ర కోశాధికారి బి.వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు తుంబూరు సునీల్ రెడ్డి, కార్యదర్శి కె.వి.వి. ప్రసాద్, ఖమ్మం సబ్ డివిజన్ అధ్యక్షులు సీహెచ్. సురేష్, కార్యదర్శి ఎం. శ్రీనివాస్, కల్లూరు సబ్ డివిజన్ అధ్యక్షులు టి. కరుణాకర్ రెడ్డి, కార్యదర్శి డి. కరుణశ్రీ, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు పి. రాజేష్, కార్యదర్శి బి. రవి, ఇతర సంఘ సభ్యులు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా నూతన సర్పంచుల ప్రమాణ స్వీకార వేడుక

### గ్రామాల్లో పండుగ వాతావరణం సర్పంచి అనే నేను వైభవంగా నూతన సర్పంచులు ప్రమాణ స్వీకారం మహోత్సవం



వైరా నేటి శుభోదయ: గ్రామపంచాయతీ సర్పంచ్ అయిన సభ్యుడైన అనే నేను అంటూ సోమవారం పల్లె పల్లెల్లో పాలకవర్గాలు కొలువుదీరాయి. ఖానాపురం రెబ్బవరం పుణ్యపురం అష్టగుర్తి పాలడుగు ముసలమడుగు కొండకుడిమ గన్నవరం గోవిందాపురం సిరిపురం లింగన్నపాలెం తాటిపూడి గొల్లపూడి స్టేజి పినపాక స్నానాల



లక్ష్మీపురం గరికపాడు విప్పలమడక నారపనేని పల్లి గొల్లెనపాడు వల్లాపురం కొస్టాల దాచాపురం వైరా మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచులు ఉపసర్పంచ్ వార్డు మెంబర్లు సోమవారం వారి వారి గ్రామపంచాయతీలో సర్పంచుల ప్రత్యేక అధికారుల సమక్షంలో ఉదయం 10:30 గంటలకు ప్రజల ఎదుట సర్పంచి అను నేను అంటూ ప్రమాణస్వీకారం చేశారు

### ప్రమాణ స్వీకారం ఇలా

.2024 ఫిబ్రవరి 1తో పాత పాలకవర్గాలు పదవి కాలం ముగిసింది ప్రత్యేక అధికారులు 20 నెలల పాటు ఇన్చార్జిగా వ్యవహరించారు. ఇటీవల ఎన్నికల్లో కొత్తగా గెలుపొందిన సర్పంచులు సోమవారం ఆయా పంచాయితీల్లో ప్రమాణ స్వీకారం చేశారు. పంచాయతీ కార్యదర్శి ఎన్నికల ఫలితాలు ధ్రువపత్రం (ఫారం 15) రిటర్నింగ్ అధికారి నుంచి అందుకుని ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తారు సర్పంచులు ఉప సర్పంచులు వార్డు సభ్యులతో ప్రత్యేక అధికారులు ప్రమాణ స్వీకారం చేయిస్తారు ఒక్కో ప్రత్యేక అధికారికి ఒకటికి మించి బాధ్యతలు ఉంటే పంచాయతీ కార్యదర్శులు చేయిస్తారు అవసరం చోట ఉపాధ్యాయులను నియమించారు . ప్రమాణ స్వీకారం అనంతరం ప్రమాణ పత్రంపై నూతన సర్పంచులు సంతకం చేశారు. గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది వైభవంగా నూతన సర్పంచులు ప్రమాణ స్వీకారం చేశారు

### విధులు బాధ్యతలు

సర్పంచులు గ్రామపంచాయతీల పరిపాలనాధికారిగా వ్యవహరిస్తూ గ్రామ సభలు నిర్వహిస్తారు. బడ్జెట్ ఆమోదం అభివృద్ధి పనులు రోడ్డు నీటి సరఫరా ఆరోగ్య విద్య వీధి దీపాలు పారిశుద్ధ్యం పర్యవేక్షణ అదేవిధంగా గ్రామ అభివృద్ధి ఉపాధి హామీ స్వచ్ఛభారత వంటి కేంద్ర రాష్ట్ర పథకాలు అమలు చేయాల్సిన బాధ్యత వీరిపైనే ఉంటుంది పంచాయతీ ఆర్థిక నిర్వహణ లాభనష్టాలు రిపోర్టులో సమర్పించాలి . ఎన్నికల తర్వాత 15 రోజుల్లో తొలి గ్రామ సభ నిర్వహించాలి 15 ఆర్థిక సంఘం నిధులు రాబట్టుకునేలా చర్యలు చేపట్టాలి అనే కార్యక్రమం పై ప్రమాణ స్వీకారం రోజు తొలి రోజు గ్రామ అభివృద్ధిపై చర్చ కొనసాగించారు.

## క్షీరసాగర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

### - సర్పంచ్ కొన్యాల బాల్ రెడ్డి

### ప్లాస్టిక్ నివారణకు వినూత్న ప్రయత్నం ప్రారంభించిన కేబీఆర్ ఫౌండేషన్ పది కిలోల ప్లాస్టిక్ ఇస్తే 10 గ్రాముల వెండి బహుమతి



గజ్వేల్ నియోజకవర్గం, 22 డిసెంబరు 2025 (నేటి శుభోదయ): సిద్దిపేట జిల్లా : ములుగు మండలం క్షీరసాగర్ గ్రామ ప్రజలు తనపై నమ్మకం ఉంచి, సర్పంచ్‌గా ఎన్నుకున్నందుకు ఆయన గ్రామస్తులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన కొన్యాల బాల్ రెడ్డి. గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొన్యాల బాల్ రెడ్డి మాట్లాడుతూ



అభివృద్ధే లక్ష్యంగా పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తానని స్పష్టం చేశారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం. డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల అలాగే పరిశుభ్రతకు ప్రాధాన్యత. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామన్నారు. వార్డు సభ్యులు, గ్రామస్తుల సలహాలతో సమిష్టిగా నిర్ణయాలు తీసుకుంటూ, క్షీరసాగర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అలాగే స్థానిక అధికారుల సహకారంతో నిధులు మంజూరు చేయించుకుని అభివృద్ధి పనులను త్వరలోనే ప్రారంభిస్తానని పేర్కొన్నారు. అలాగే నూతన పద్ధతిలో ప్లాస్టిక్ నివారణకు నడుం బిగించామని కేబీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తెలిపారు. గ్రామంలో ప్రతి శనివారం రోజున పది కిలోల ప్లాస్టిక్ ఇస్తే పది గ్రాముల వెండి బహుమతి అందజేస్తామని ప్రకటించారు, ఈ పద్ధతి ద్వారా ప్లాస్టిక్ వాడకంపై ప్రజల్లో అవగాహన పెరిగి ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా మానేస్తారని తద్వారా ఆరోగ్యమైన గ్రామంగా క్షీరసాగర్ నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్షీరసాగర్ గ్రామ సర్పంచ్ కొన్యాల బాల్ రెడ్డితో పాటు ఉప సర్పంచ్ నల్ల రమేష్, ఎడ్ల లక్ష్మీ నర్సింగరావు, జంగిటి సత్యనారాయణ, బోయిని సంజీవ్, వల్లకాటి మహేష్, నారిగళ్ల సరిత గణేష్, కుకునూరి సునీత బాబు, కోల మధుసూదన్, ఇరుకుల ఆనంద్ కుమార్, నల్ల లక్ష్మీ నరేందర్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ విద్యాలయం లో ఘనంగా రామానుజన్ జయంతి

### జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



కేశంపేట ప్రతినిధి నేటి శుభోదయ: మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయం హై స్కూల్ ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి వెంకట్ రెడ్డి,గణిత ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది సమక్షంలో విద్యార్థులు క్విజ్



, ఉపన్యాస,పాటల పోటీలు మొదలైన అంశంలో తమ ఆసక్తి మరియు ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ. .వినూత్నమైన, తార్కిక ఆలోచనను ప్రోత్సహించడం మరియు విద్యార్థులలో గణితం పై ప్రేమను పెంపొందించడం, కళలు సాంస్కృతిక విద్య యందు పిల్లలకు ఆసక్తిని పెంపొందించడం, రోజువారి జీవితంలో ఉపయోగపడే విధంగా ఎంతో అద్భుతంగా ప్రదర్శన చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవనాల కాంప్లెక్స్ మరియు సీసీ రోడ్డును ప్రారంభించిన శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

### 15 ఆర్థిక సంఘం నిధులు 22 లక్షల అంచనా వ్యయంతో పూర్తిచేసిన గ్రామపంచాయతీ భవనాల కాంప్లెక్స్ సముదాయం

### 15 ఆర్థిక సంఘం నిధులు 12 లక్షల అంచనా వ్యయంతో రోగియాభి దర్గా నుండి మదరస వరకు సిసి రోడ్డు నిర్మాణం

### ఈ కార్యక్రమంకు భారీగా తరలివచ్చి ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన కూటమి నాయకులు



నేటి శుభోదయ న్యూస్,, వెలుగోడు...: వెలుగోడు మండలంలోని వెలుగోడు మేజర్ గ్రామపంచాయతీ నందు 15వ ఆర్థిక సంఘం నిధులు 22 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవన సముదాయము కాంప్లెక్స్



ను అలాగే 15వ ఆర్థిక సంఘం 12 లక్షల అంచనా వ్యయంతో రోగియాభి దర్గా నుండి మదరస వరకు వేసిన సిసి రోడ్డును శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రారంభించడం జరిగినది. ఎమ్మెల్యేకు కూటమి నాయకులు బొక్కేలు మరియు దండలతో బాణాసంచా కాలుస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎప్పుడైనా కట్టుబడి



ఉంటుంది. అలాగే ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు మన నియోజకవర్గంలో చాలామంది నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంచడం జరిగినది. నియోజకవర్గ సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే పరిశీలించి పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తామని చెప్పడం జరిగింది. అనంతరం మదరస లోకి వెళ్లి పరిశీలించడం జరిగినది.ఎస్ డి బి ఐ నాయకులు ఉర్దూ పాఠశాల చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రతను గురించి వినతి పత్రం ఎమ్మెల్యేకు అందజేయడం జరిగినది. అనంతరం ఎమ్మెల్యే రోకియాబి దర్గా లోనికి వెళ్లి దర్శనం చేసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు అన్నారపు శేశిరెడ్డి,వెలుగోడు



పట్టణ అధ్యక్షులు రసూల్, క్లస్టర్ ఇంచార్జ్ ఖలీల్, వెలుగోడు మాజీ సర్పంచ్ కలాం, డాక్టర్ జాకీర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు సంజీవయ్య, రాము, మరియు టిడిపి నాయకులు ఎల్లాల కృష్ణుడు, బియ్యం రసూల్,తెలుగు రమణ, తెలుగు బుడ్డన్న,తెలుగు చిన్న శ్రీను, ఎల్ల నాగేంద్ర గుంత కందాల రమణ, ఇతర టిడిపి నాయకులు మరియు జనసేన నాయకులు షాలు బాషా, వీరనారీమణులు సుకన్య, సులోచన మరియు బిజెపి నాయకులు పోతుల రాజశేఖర్ రెడ్డి,నూలు నాగేశ్వరరావు, శివ, తదితరులు అలాగే వెలుగోడు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల జైపాల్ మరియు అన్ని శాఖల అధికారులు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో మహిళా మణులు పాల్గొనడం జరిగినది.

# అక్రిడిటేషన్ జీవో జారీ చేసిన ప్రభుత్వం

వైరా నేటి శుభోదయ: రాష్ట్రంలోని జర్నలిస్టులకు ఇచ్చే మీడియా అక్రిడిటేషన్ కార్డుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2016 నాటి పాత నిబంధనలను రద్దు చేస్తూ, 'తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్-2025'ను ఖరారు చేస్తూ ప్రభుత్వం జీవో (G.O.Ms.No.252) జారీ చేసింది.

**కొత్త నిబంధనల ముఖ్యాంశాలు:**

**అక్రిడిటేషన్ కమిటీల కాలపరిమితి:**

రాష్ట్ర స్థాయి , జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీల పదవీ కాలం రెండేళ్లుగా నిర్ణయించారు. కొత్త కమిటీలు ఏర్పాటయ్యే వరకు పాతవే కొనసాగుతాయి. అక్రిడిటేషన్ కార్డు, మీడియా కార్డు: అక్రిడిటేషన్ కార్డు: ఇది ప్రభుత్వ సమాచారాన్ని సేకరించేందుకు రిపోర్టర్లకు గుర్తింపుగా ఉపయోగపడుతుంది. మీడియా కార్డు: డెస్క్జర్నలిస్టులకు ఇచ్చే ఈ కార్డులు కేవలం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనం పొందేందుకు మాత్రమే పనికివస్తాయి.

**డిజిటల్ మీడియాకు తొలిసారి నిబంధనలు:**

డిజిటల్ న్యూస్ మీడియాకు అక్రిడిటేషన్ ఇవ్వాలంటే సదరు వెబ్‌సైట్‌కు గత ఆరు నెలల్లో నెలకు కనీసం 5 లక్షల మంది విజిటర్స్ ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ మీడియా కేటగిరీలో గరిష్టంగా 10 కార్డులు మాత్రమే ఇస్తారు. ఎలిజిబిలిటీ క్రైటీరియా:న్యూస్ పేపర్లు: కనీసం 2,000 ప్రతులు పంపిణీ అవుతున్న దినపత్రికలే అక్రిడిటేషన్‌కు అర్హులు. పిఆర్‌జిఐ రిజిస్ట్రేషన్ తప్పనిసరి. ఎలక్ట్రానిక్ మీడియా: శాటిలైట్ ఛానళ్లు 50% వార్తా కంటెంట్‌ను కలిగి ఉండాలి. లోకల్ కేబుల్ ఛానళ్లు రోజుకు కనీసం 3 బులెటిన్లు టెలికాస్ట్ చేయాలి. జర్నలిస్టుల అర్హత: స్టేట్ లెవల్ అక్రిడిటేషన్ కోసం డిగ్రీ విద్యార్హత లేదా ఐదేళ్ల అనుభవం ఉండాలి. నియోజకవర్గ, మండల స్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి.

**ఫ్రీలాన్స్ - వెటరన్ జర్నలిస్టులు:**

15 ఏళ్ల అనుభవం ఉన్న ఫ్రీలాన్సర్లు, 30 ఏళ్ల అనుభవంతో పాటు 58 ఏళ్లు నిండిన వెటరన్ జర్నలిస్టులు కూడా కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చు. కమిటీల నిర్మాణంరాష్ట్ర కమిటీ (%ూహీూజ%): మీడియా అకాడమీ చైర్మన్ చైర్మన్‌గా, ఐఅండ్‌పిఆర్ కమిషనర్ కో-చైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఇందులో వివిధ జర్నలిస్ట్ యూనియన్ల ప్రతినిధులు, పీసీఐ సభ్యులు ఉంటారు.

జిల్లా కమిటీ : జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, డీపీఆర్వో మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

నిబంధనల ఉల్లంఘన జరిగితే:అక్రిడిటేషన్ కార్డులను దుర్వినియోగం చేసినా, తప్పుడు సమాచారం ఇచ్చినా లేదా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా కార్డులను రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. పోగొట్టుకున్న కార్డుల స్థానంలో డూప్లికేట్ కార్డు కోసం రూ.250 చెల్లించాల్సి ఉంటుంది.

## ఏడి ని కలిసిన పిఆర్ టి యు నేతలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: 2008 డీఎస్సీ ద్వారా నియామకం పొందిన ఉపాధ్యాయులకు నోషనల్ సీనియారిటీ ఇవ్వాలని కోరుతూ అడిషనల్ డైరెక్టర్ కే .లింగయ్య కు ప్రాతినిధ్యం చేసిన పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి . గతంలో కోర్టును ఆశ్రయించిన ఉపాధ్యాయులకు నోషనల్ సీనియార్టీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కోర్టుకు వెళ్లని ఉపాధ్యాయులందరికీ నోషనల్ సీనియారిటీ కల్పించాలని కోరడమైనది. ఈ విషయం పైన అడిషనల్ డైరెక్టర్ కె. లింగయ్య సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపేలా అంగీకారం తెలిపారు. ప్రాతినిధ్యం చేసిన వారిలో పిఆర్ టి యు టి ఎస్ ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వరరావు (వైవీ) , పి ఆర్ పి ఏ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోత్కూరి మధు, కందుల వెంకట్ నర్సయ్య , పి ఆర్ పి ఏ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం దామోదర్ రెడ్డి .

## డా.రామానుజన్,గణిత శాస్త్రజ్ఞుడు జయంతి సందర్భంగా,శ్రీ భాషిత పాఠశాలలో "మాథ్స్ కార్నివల్"ఘనంగా నిర్వహణ





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 22 నేటి శుభోదయ: ఆర్మూర్ లోని శ్రీ భాషిత పాఠశాలలో సోమవారం మాథ్స్ కార్నివల్ ను ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా విద్యార్థుల్లో గణితంపై ఆసక్తిని పెంపొందించడమే లక్ష్యంగా మాథ్స్ కార్నివల్ ఏర్పాటు చేసి,విద్యార్థులతో చేయించిన గణిత ప్రయోగాలను ప్రదర్శింపచేశారు.ఈ కార్నివల్ లో ప్రీ-ప్రైమరీ నుంచి హై స్కూల్ విద్యార్థుల వరకు వివిధ తరగతుల విద్యార్థులు గణిత నమూనాలు,చార్టులు,ప్రాజెక్టులు,గేమ్స్,పజిల్స్ ద్వారా గణితాన్ని సులభంగా,ఆసక్తికరంగా వివరించారు.సంఖ్యల ప్రాధాన్యత,దినచర్యలో గణిత వినియోగం,తర్కశక్తి అభివృద్ధి వంటి అంశాలపై విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత మేళాను ఏర్పాటు చేశామన్నారు.గణితం భయపడాల్సిన విషయం కాకుండా జీవన నైపుణ్యాలను పెంపొందించే శాస్త్రమని,రోజువారీ జీవితంతో నిద్ర లేచిననుండి పడుకునే వరకు గణితం ముడిపడి ఉంటుందని ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆలోచనా శక్తి,సృజనాత్మకతను పెంచుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని,వారికి గణితం పట్ల ఆసక్తి కలిగే విధంగా ప్రాజెక్టులు తయారు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్,ప్రిన్సిపల్స్,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాపాలకులుగా..ఆదర్శ గ్రామాల భివృద్ధికి కృషి చేయాలి..

### ఎమ్మెల్యే రాందాస్ నాయక్



వైరానేటిశుభోదయ: స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గ్రామ పంచాయతీ ల్లో గెలుపొందిన సర్పంచులు, పాలకవర్గ సభ్యులు అందురూ సమిష్టి కృషితో ముందుకు సాగి ఆదర్శ గ్రామాల అభివృద్ధికి పాటుపడి ప్రజలు మెచ్చే ప్రజా పాలకులుగా మంచి గుర్తింపు తెచ్చుకోవాలని స్థానిక వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సూచించారు.ప్రభుత్వ ఆదేశాను సారం స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, పాలక వర్గ సభ్యులు అందరు సోమవారం నాడు పదవీ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా స్థానిక కొణిజర్ల మండల కేంద్రంలో గల పంచాయతీ కార్యాలయం ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే నారాయణరావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక కొణిజర్ల మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు అధ్యక్షాధ్వర్యంలో సర్పంచుల అభినందన సన్మాన సభ కార్యక్రమం పండుగ వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ పలువురు నాయకులు హాజరై స్థానిక కొణిజర్ల సర్పంచ్గా ఎన్నికైన గూదే పుష్పావతిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో గెలుపొందిన సర్పంచులు, పాలక వర్గ సభ్యులు అందరూ సమిష్టి కృషితో ముందుకు సాగి గాంధీ జీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాల నిర్మాణస్థాపనే ధ్యేయంగా పని చేసి ఆదర్శ గ్రామాల అభివృద్ధికి బాటలు వేసేలా కృషి చేసి ప్రజలు మెచ్చే ప్రజా పాలకులుగా గుర్తింపు తెచ్చుకొని, ఇందిరమ్మ గ్రామ రాజ్యపు వెలుగులతో నింపాలని ఆకాంక్షిస్తూ అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ, స్థానిక వైరా నియోజకవర్గ నాయక ప్రముఖులు, సిపిఎం, సిపిఐ పార్టీల నాయకులు పలువురు సర్పంచులు, ఆయా స్థానిక గ్రామాల నాయకులు, ప్రజలు హాజరై ఎమ్మెల్యేకి బ్రహ్మరథం పట్టినారు.



## గిరిపల్లి లో వార్డ్ మెంబర్లు గా ప్రవీణ్ రేణుక ప్రమాణ స్వీకారం

### కలిసి వచ్చిన అదృష్టం రెండు వార్డుల్లో గెలుపొందిన దంపతులు



గజ్వేల్ నియోజకవర్గం, 22 డిసెంబరు 2025 (నేటి శుభోదయ): సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇటీవల 5 వ వార్డ్ నుండి బండారు ప్రవీణ్ 6 వ వార్డ్ నుండి బండారు రేణుక పోటీచేసి ఘన విజయం సాధించారు సోమవారం గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణస్వీకారం మహోత్సవంలో భాగంగా బండారు ప్రవీణ్ రేణుక దంపతులు ప్రమాణ స్వీకారం నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో రెండు వార్డులలో మమ్మల్ని గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఒక గ్రామంలో వార్డ్ మెంబర్ గా గెలవడమే కష్టం అనుకునే ఈ రోజుల్లో ఒకే కుటుంబంలో భార్యా భర్తలిద్దరు వార్డ్ మెంబర్లుగా గెలుపొందడం పట్ల విశ్లేషకులు, ప్రముఖ రాజకీయ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే గజ్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది.

## అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పుట్టినరోజు రోజు వేడుకలు.

### హాజరైన ఉప సర్పంచ్ భూపాల్ రెడ్డి,వార్డు సభ్యులు.
### చిన్నారితో కేక్ కటింగ్ చేయించిన ఉప సర్పంచ్, వార్డు సభ్యులు,అంగన్వాడీ టీచర్,తల్లిదండ్రులు.





కేశంపేట ప్రతినిధి నేటి శుభోదయ: అంగన్వాడీ కేంద్రంలో చిన్నారి నిత్యశ్రీ పుట్టినరోజు రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు..సోమవారం మండల పరిధిలోని పోమాల్ పల్లి గ్రామ పంచాయతీలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో టీచర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.గ్రామానికి చెందిన చాకలి పద్మ ప్రవీణ్ దంపతుల కూతురు చిన్నారి నిత్యశ్రీ రెండవ సంవత్సరం పుట్టినరోజు వేడుకలను టీచర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా జరిపారు.ఈ వేడుకలకు ముఖ్య అతిధులుగా గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్ బుర్రి భూపాల్ రెడ్డి,వార్డు సభ్యులు రాఘవేందర్,హాజరయ్యి చిన్నారి నిత్య శ్రీ తో కేక్ కటింగ్ చేయించి,ఆశీర్వదించారు.ఈ సందర్భంగా సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి మాట్లాడుతూ..అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారుల పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషం అని,పిల్లల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ద్వారా ఐక్యతకు నిదర్శనం అన్నారు.అంగన్వాడి సెంటర్ల ద్వారా అందుతున్న పౌష్టికారాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అంగన్వాడి సెంటర్లో ఆట పాటలు,విద్యతో విద్యార్థుల భవితవ్యాన్ని సక్రమంగా తీర్చిదిద్దడానికి టీచర్లు,ఆయాలు చేస్తున్న కృషిని అభినందించారు.ఈ జన్మదిన వేడుకలలో వార్డు సభ్యులు నిదురం జంగయ్య యాదవ్,రాఘవేందర్ జీ,రామ్ చల్మారెడ్డి,నాయకులు దాసరి నర్సింహా,బండ కృష్ణయ్య యాదవ్,మీసాల జగన్, పోలే పోగు శ్రీకాంత్,మల్లేష్ యాదవ్,చాకలి అనిత కృష్ణ,నిదురం మల్లేష్ యాదవ్,దాసరి వెంకటేష్,ఆశాకర్త పద్మ,అంగన్వాడీ కేంద్రానికి వచ్చే తల్లిదండ్రులు స్వాతి,సోనీ, యాదమ్మ,కీర్తన,అంగన్వాడీ కేంద్రం పిల్లలు,పాఠశాల విద్యార్థులు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



ఖమ్మం, కూసుమంచి ,**(నేటి శుభోదయ):** జాతీయ గణిత దినోత్సవాన్ని మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్ బో స్కూల్స్ , జేవీఆర్ కళాశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ కేంబ్రిడ్జి యూనివర్సిటీ నుంచి 'బ్యాచ్‌లర్ ఆఫ్ సైన్స్ బై రీసెర్చ్' అవార్డును అందుకున్న గొప్ప వ్యక్తి, భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అని కొనియాడారు. ఆధునిక గణిత శాస్త్రానికి పునాదులు వేసిన అసాధారణ మేధావి రామానుజన్ అన్నారు. శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్ర గొప్పతనాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.శ్రీనివాస రామానుజన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమయపాలన పాటిస్తూ ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని దానికి అనుగుణంగా ప్రణాళికలను ఇప్పటినుంచే ఏర్పాటు చేసుకొని ఆ దిశగా ముందడుగు వేయాలని ఆకాంక్షించారు. సమయపాలన పాటిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే, ప్రతి క్షణాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకోవాలని సూచించారు.సమయాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకున్నవారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. సమయపాలన అనేది ఒత్తిడిని తగ్గించి, జీవితాన్ని ప్రయోజనకరంగా మలచుకునే ఒక ముఖ్యమైన నైపుణ్యమన్నారు. ఒక్క నిమిషం సమయం కూడా విలువైనేదన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన గణిత నమూనాలను చూసి వారిని అభినందించారు. క్విజ్ పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలోఅకడమిక్‌డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ ,ఉపాధ్యాయులు,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.







## రెడ్డిపాలెం టోల్ ప్లాజా వద్ద ముమ్మరంగా వాహనాల తనిఖీ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు..

### చందోలు ఎస్.ఐ. మర్రి వెంకట శివకుమార్..




బాపట్ల నేటి శుభోదయ డిసెంబర్ 22 : బాపట్ల జిల్లా ఎస్.పి. బి ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, పిట్టలవానిపాలెం మండలం చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్డిపాలెం టోల్ ప్లాజా వద్ద పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఎస్.ఐ. మర్రి వెంకట శివకుమార్ తన సిబ్బందితో కలిసి జాతీయ రహదారిపై వెళ్లే ద్విచక్ర వాహనాలు, కార్లు భారీ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. మర్రి వెంకట శివకుమార్ మాట్లాడుతూబీ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా అక్రమ రవాణాను అరికట్టడానికి ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. వాహనదారులు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. వాహనదారులు తమ వెంట తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్.సి, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్‌లను కలిగి ఉండాలి. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ప్రాణరక్షణకు ఎంతో అవసరమని, కారులో ప్రయాణించే వారు సీటు బెల్టు ధరించాలని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, నిబంధనలు అతిక్రమిస్తే వాహనాలను సీజ్ చేయడంతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. జిల్లాలో గంజాయి, అక్రమ మద్యం నగదు అక్రమ రవాణాను అరికట్టేందుకు నిరంతరం నిఘా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మక్కపల్లి గ్రామ అభివృద్ధికి అంకితమవుతాను

### సర్పంచ్ పావని గణేష్ యాదవ్



గజ్వేల్ నియోజకవర్గం, 22 డిసెంబరు 2025 (నేటి శుభోదయ): సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం లక్ష్మక్కపల్లి గ్రామ సర్పంచ్‌గా నన్ను భారీ మెజారిటీతో గెలిపించిన గ్రామ పెద్దలకు, తల్లులకు, సోదర సోదరీమణులకు మరియు యువతీ యువకులకు పేరుపేరునా నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా సర్పంచ్ పావని గణేష్ యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి గ్రామాభివృద్ధి బాధ్యతను అప్పగించిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటాను. రాజకీయాలకు అతీతంగా, అందరినీ కలుపుకుని లక్ష్మక్కపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా ప్రధాన లక్ష్యం. గ్రామంలోని తాగునీరు, డ్రైనేజీ, రహదారులు మరియు విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు నా వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే గ్రామ సమస్యల పరిష్కారంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సేవకు అంకితమవుతానని ఆమె స్పష్టం చేశారు. తన గెలుపుకు సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు,శ్రేయోభిలాషులకు ఈ విజయం అంకితమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవి మల్లేష్, మారబోయిన మౌనిక మహేందర్ యాదవ్, యాదగిరి యాదవ్, దేవి వర లక్ష్మీ బాలకృష్ణ, మస్కురి నవీన్, జూపల్లి నరహరి, గోపాల్, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ జగనన్న జన్మదినోత్సవం శుభసందర్భంగా మన లీడర్ కోన రఘుపతి గారి అధ్యక్షతన రక్తదానం చేసిన చల్లా రామయ్య



బాపట్ల నేటి శుభోదయ డిసెంబర్ 22 : ఈరోజు బాపట్ల చీలు రోడ్డు సెంటర్ లో బాపట్ల జిల్లా సాధకుడు మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి గారి ఆదేశాలమేరకు బాపట్ల జిల్లా వైయస్సార్సీపీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు మరియు సంచారజాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య జననేత మాజీ సిఎం వైయస్ జగనన్న జన్మదినోత్సవ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించి కోన రఘుపతి గారికి గజమాలలతో సత్కరించి ఆయన చేతుల మీదుగా పుట్టినరోజు కేక్ కటింగ్ చేయించారు. అనంతరం కోన రఘుపతి గారి అధ్యక్షతన బాపట్ల వైయస్సార్సీపీ యువజన విభాగం వారి ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన కార్యక్రమంలో చల్లా రామయ్య పాల్గొని జగనన్న పుట్టినరోజును పురస్కరించుకుని రక్తదానం చేశారు. కోన రఘుపతి గారి ఆదేశాలమేరకు బాపట్ల నియోజకవర్గ స్థాయిలో వైయస్ జగనన్న పుట్టినరోజు వేడుకలను మా వైసీపీ నాయకులందరూ కలిసి ఎంతో ఘనంగా నిర్వహించటం గర్వనీయమని ఈ సందర్భంగా చల్లా రామయ్య మీడియాకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైసీపీ వైస్ ప్రెసిడెంట్ కోకి రాఘవరెడ్డి, బాపట్ల జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య మరియు బాపట్ల పట్టణ వైసీపీ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, రాష్ట్ర వైసీపీ క్రిస్టియన్ మైనారిటీ కార్యదర్శి జాన్ బూడా, వైసీపీ సీనియర్ నాయకులు మణిభూషణం, ఇనగలూరి మాల్యాద్రి, సాయిల మురళీ, బి. పాల్ తదితర నాయకులు మరియు కోన సైనికులు పాల్గొన్నారు.

## ములుగు సర్పంచ్ కనకయ్యకు హృదయపూర్వక అభినందనలు

### బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బట్టు అంజిరెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం, 22 డిసెంబర్ 2025 ( నేటి శుభోదయ): తెలంగాణలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం ములుగు గ్రామపంచాయతీ సర్పంచ్‌గా కనకయ్య విజయం సాధించారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బట్టు అంజిరెడ్డి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు కనకయ్యను గెలిపించారని, రాబోయే రోజుల్లో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలమైన పట్టును నిరూపించుకుందని, కనకయ్య నాయకత్వంలో గ్రామ సమస్యలు పరిష్కారం అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 68 ఫిర్యాదులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 22 నేటి శుభోదయ: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 68 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్,జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సాయన్నలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా,అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## ఘనంగా కాకతీయ పాఠశాల లో గణిత శాస్త్ర వేత్త రామానుజన్ జయంతి వేడుకలు

### పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి




మంథని, డిసెంబర్-22, నేటి శుభోదయ: మంథని కాకతీయ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గణితానికి చేసిన సేవలను గురించి పాఠశాల ప్రిన్సిపల్, గణిత ఉపాధ్యాయుడు ప్రదీప్ రెడ్డి తెలియజేశారు. గణిత విశ్లేషణ, సంఖ్యా శాస్త్రము, అనంత శ్రేణులు, నిరంతర భిన్నాలు, త్రికోణమితి వంటి రంగాలలో శాస్త్రీయ శిక్షణ లేకపోయినా తనదైన శైలిలో గణిత సమస్యలకు పరిష్కారం కనుగొన్నారు అని అన్నారు. రామానుజన్ నెంబర్ 1729 అని దీనిని రెండు విభిన్న విధాలుగా, రెండు ఘనాల మొత్తముగా వ్యక్తపరచవచ్చు అన్నారు. ఆయన అతి చిన్న వయసులో చనిపోవడం భారతదేశానికి తీరని లోటు అన్నారు. ఆయన జన్మదినోత్సవాన్ని జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకోవడం గణిత ఉపాధ్యాయులందరికీ ఒక ప్రేరణ అన్నారు. అనంతరము ఆయన జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి గణిత ఉపాధ్యాయులకు పిల్లలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పిల్లలందరూ గణితానికి సంబంధించి అనేక ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అనేక గణిత సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పలువురుని అలరించారు. గణిత రంగోలి మ్యాథమెటిక్స్ క్విజ్ కాంపిటీషన్ నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయుడు దేవేందర్ ఆర్గనైజర్ గా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి. శ్రావణ్ రెడ్డి, స్రవంతి, పావని, పాఠశాల గణిత ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చలి తీవ్రత నుండి విద్యార్థులకు రక్షణ కల్పించాలి

### పి డి ఎస్ యు డిమాండ్

### ప్రజావాణిలో వినతి పత్రం అందజేత.




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 22 నేటి శుభోదయ: గురుకుల విద్యా సంస్థల్లో టైమ్ టేబుల్ మార్చాలని,చలి తీవ్రత దృష్ట్యా అన్నీ ప్రభుత్వ,ప్రైవేట్ విద్యాసంస్థలను గంట ఆలస్యంగా తెరిచేలా చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ,కేజీబీవీ, గురుకుల,సంక్షేమ హాస్టల్ల విద్యార్థులకు చలినుండి తగు రక్షణ కల్పించేల చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ కి పి డి ఎస్ యు ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పి డి ఎస్ యు నగర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎండీ.నసీర్, ఆర్.వినోద్ కుమార్ లు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో చలి తీవ్రత ఎక్కువగా ఉందన్నారు.పాఠశాలలకు సమయానికి వెళ్లడానికి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.గురుకుల,కేజీబీవీ,ప్రభుత్వ హాస్టల్లల్లో చదువుతున్న విద్యార్థులకు సరైన మౌలిక సౌకర్యాలు లేకపోవడంతో తీవ్ర అవస్థలకు గురవుతున్నారన్నారు.శాశ్వత భవనాలు లేని హాస్టల్స్ విద్యార్థుల సమస్యలు అన్నీ,ఇన్నీ కావనీ,ముఖ్యంగా గురుకులాల్లో శాస్త్రీయమైన టైం టేబుల్ లేక విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని తెలిపారు.ముఖ్యంగా అద్దె భవనాల్లో కొనసాగుతున్న హాస్టల్ల విద్యార్థులు ప్రత్యక్ష నరకాన్ని చూస్తున్నారన్నారు.రాత్రి 10 వరకు మళ్ళీ ఉదయం 6 గంటలకు స్టడీ అవర్స్ ఉండడం,ఉదయం 8 గంటలకే క్లాసులు ప్రారంభమవడంతో తెల్లవారుజాము మూడు గంటల నుండే విద్యార్థులు మలమూత్రాలు,స్నానాల కొరకు లైన్లో బారులు తీరుతున్న పరిస్థితి ఉన్నదన్నారు.సరైన నిద్ర లేక,స్నానం, కాలకృత్యాలను తీర్చుకోవడానికి,సరిపడా బాత్రూంలు లేక,సమయం సరిపోక విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు.సౌకర్యాలు లేమీ,తీవ్ర ఒత్తిడితో శారీరకంగా,మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీసంక్షేమ,ఎస్.ఎం.హెచ్ వసతి గృహాల్లో కొన్ని మాత్రమే సొంత భవనాలు కలిగి ఉన్నాయన్నారు ఇందులో కొన్ని శిథిలావస్థలో ఉన్నవి,మరికొన్ని మరమ్మత్తులకు నోచుకోకుండా ఉన్నవి,కిటికీలు,సరిపడా దుప్పట్లు, స్నానాలకు వేడినీరు లేకపోవడంతో చలి తీవ్రతకు విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు.అటు ఇటుగా కేజీబీవీ విద్యార్థుల పరిస్థితులు ఇట్లే ఉన్నాయని తెలిపారు.మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం,స్వచ్ఛమైన తాగునీరు అందేలా చర్యలు చేసుకోవాలన్నారు.కానీ ప్రభుత్వం, అధికారులు విద్యార్థుల సంక్షేమం కోసం పాటుపడుతున్నామని ప్రకటనలతో సరిపెట్టకుండా,తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నగర సహాయ కార్యదర్శి సృజన్,తే.యూ.నాయకులు నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వం అద్భుత నిర్ణయం

### పథకం ఉపాధి హామీ పథకం125 రోజుల పనిపెంచిన కేంద్రం

### గిరిజ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాయం వెంకయ్య




వి.ఆర్.పురం,డిసెంబర్22(నేటి శుభోదయ ప్రతినిధి): మోడీ ప్రభుత్వం.ఉపాధి హామీ పథకాన్ని జి రాంజీ పథకంగా మార్చిన బి.జె.పి,నరేంద్ర మోడీ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ఇకనుండి ఉపాధిహామీ పనులు100 రోజులకు బదులుగా 125 రోజులుపెంచినట్టు భారతీయ జనతాపార్టీ రాష్ట్ర గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు పాయం వెంకయ్య తెలిపారు.సోమవారం,వరరామచంద్రాపురం, కూనవరం మండలాల ముఖ్యనాయకుల సమావేశంజరిగింది.ఈసందర్భంగా పాయం వెంకయ్యని,గిరిజన మోర్చా రాష్ట్ర



ఉపాధ్యాయులు గా నియమించిన సందర్భంగా వారికి సాలువతోఘనంగా సన్మానించడం జరిగిందని వివరించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ కొంతమందిఉపాధి కూలీలకుపని దినాలు పెంచటాన్నికూలీలకు!మేలుజరగటాన్ని ఇష్టంలేక విమర్శిస్తున్నారని,ఆరోపించారు. పోలవరం నిర్వాసితులకు అకౌంట్స్ లో డబ్బులుపడుతుంటే జీర్ణించుకోలేక,కేంద్ర ఎన్.డి.ఏ ప్రభుత్వంపై విమర్శలు చేయటం తగదని హెచ్చరించారు. వరరామచంద్రాపురం, మండలంలో కూటమి ప్రభుత్వం అన్నవరం బ్రిడ్జి మంజూరుచేస్తే కొంతమంది ధర్నాలు పేరుతో రాజకీయాలు చేయటం మానుకోవాలని హితవు పలికారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లోకూటమిపార్టీలు, జనసేన,తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ కలిసిఎన్నికలరంగంలో ఉంటాయని,అందులో ఏలాంటి సందేహం అక్కర్లేదు వివరించారు. పార్టీలమధ్య అనైక్యతను కొంతమంది సృష్టించేందుకు ప్రయత్నించటం మానుకోవాలని,సూచించారు. ఈసందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి బొర్రా కామేశ్వరి, సీనియర్ నాయకులు కారం ధారయ్య,మాట్లాడుతూ ప్రతి ఊరిలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయటం గ్రామ బూత్ కమిటీలు పూర్తిచేయాలని పేర్కొన్నారు.రాబోవు అన్నీ ఎన్నికల్లో కూటమికలిసికట్టుగా ఉండే ప్రయత్నం చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు, కూనవరం మండల అధ్యక్షులు కరక పవన్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శి ఊయిక. రత్తయ్య, డివిజన్ నాయకులు సోందే నాగేశ్వరరావు,సీనియర్ నాయకులు కడుపు రమణ, గూటాల రాంబాబు,నల్లారపు దివాకర్,మండల కార్యదర్శి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు నాయకులకు పిలుపు..

### ప్రజల్లో ఉంద్దాం..
### ప్రజలకోసం పనిచేద్దాం..
### శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవి ఆదేశాలను పాటిద్దాం..
### తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్..




వి.ఆర్.పురం.డిసెంబర్22(నేటి శుభోదయ ప్రతినిధి): ప్రజల్లో ఉండాలి ప్రజల మద్దతు కోరాలి,రాబోవుస్థానిక సంస్థల ఎన్నికల్లో అన్నీ స్థానాలు కైవసం దిశగా పావులుకథపాలని,ఉమ్మడి నిర్ణయాలతో గ్రామాల్లో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని,తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,పిలుపునిచ్చారు.సోమవారం ఏ.ఎస్.డి.ఎస్,కార్యాలయంలో, రంపచోడవరం,నియోజకవర్గం




శాసనసభ్యురాలు,మిరియాల శిరీషాదేవి,ముఖ్యకార్యకర్తల సమావేశం, సీనియర్ నాయకులు,మాజీ జడ్పీ.టి.సి, ముత్యాల రామారావు,సొసైటీ చైర్మన్ గొంది చంద్రయ్య,అధ్యక్షుతన సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రతీ నాయకులు, ముఖ్యకార్యకర్తలు,జనంతో సత్సంబంధాలు కలిగి ఉండాలని,ప్రజల అవసరానికి అందుబాటులో ఉండాలని సూచించారు.జనానికి దగ్గరయ్యేందుకు ప్రయత్నించాలని దిశానిర్దేశం చేశారు.జనాలను విస్మరిస్తే గత అనుభవాలు గుర్తు చేశారు.రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు,పోలవరం ప్యాకేజీ, పరుగులు పెట్టిస్తున్న తీరును వివరంగా ప్రజలకు చెప్పాలని,ఇదిఅందరి బాధ్యతగా ఉండాలని పేర్కొన్నారు. వికసిత్ భారత్,వికసిత్ ఆంధ్రప్రదేశ్ ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని, సమయం దగ్గర పడుతుందని వివరించారు.ప్రజలకు దగ్గరగా!ప్రజల అవసరాలను గుర్తించి పనిచేస్తే విజయ తీరాలు సునాయాసంగా చేరుకోవచ్చునని పిలుపునిచ్చారు.అందరం కలిసి పనిచేస్తే అనుకున్నదానికన్నా అదనంగా ఫలితాలు ఆశించవచ్చునని ఆయన తెలిపారు.సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించే విధానాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని



నాయకులకు, కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రామారావు ,ఎం.పి.టి.సి, వాళ్ల వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు బొర్రా నరసింహారావు, బి.సి,సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ముత్యాల సిద్ధార్థ, మండల ఐ.టి.డి.పి, కన్వీనర్ రాజేంద్రప్రసాద్, రామాలయం చైర్మన్ పెందుర్తి సుదర్శన్,శివాలయం చైర్మన్ బొర్రా ఆదినారాయణ,ఎస్టీ సెల్ అధ్యక్షులు రాజు,ఎస్సీ సెల్ అధ్యక్షులు అచ్చిరాజు, బి.సి,సెల్ అధ్యక్షులుకె శ్రీనివాస్,మైనార్టీ సెల్ అధ్యక్షులు పులి సాహెబ్, మాజీ సొసైటీచైర్మన్ ముత్యాల చంద్రశేఖర్, సత్యనారాయణ, భాను,శ్రీను,రేవు సింహాచలం, సూరి,అయిపతి, రాజు,ఎమ్మార్ పి.ఎస్,నాయకులు బింగి విష్ణుమూర్తి,సుబ్బారావు, దుర్గారావు,ముత్యాల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని నాయకులు అభిప్రాయపడ్డారు.

## నా విజయానికి 7వ వార్డు ప్రజలకు అభినందనలు

### ఘనంగా ప్రమాణస్వీకారం 7వ వార్డు నెంబర్ కొండ్రు భాస్కర్.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి డిసెంబర్ 22: యాచారం మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలో సిపిఎం పార్టీ 7వ వార్డు గెలిచిన సందర్భంగా వార్డు ప్రజలతో మాట్లాడుతూ కొండ్రు భాస్కర్, నాకు సహకరించిన వార్డు ప్రజలకు ధన్యవాదాలు. 7వ వార్డులో ఏ సమస్య ఉన్న ఎప్పటికప్పుడు స్పందిస్తాను. నా వార్డులో ఉన్న ప్రజల సమస్యలను నా సమస్యగా భావిస్తాను. నన్ను ఆదరించి నన్ను బలపరిచిన సీపీఎం పార్టీని మీరందరూ అక్కున చేర్చుకున్న సందర్భంగా మీకు ఎల్లవేళలా నా సేవలు ఉంటాయని అన్నారు. నా గెలుపుకు కష్టపడ్డ సిపిఎం పార్టీ కార్యకర్తలకు అదే విధంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు నేను ఎంతో రుణపడి ఉన్నానని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా నాకోసం బాగా కష్టపడ్డ కార్యకర్తలు,నాయకులు అందరికీ ధన్యవాదాలు. నా గెలుపులో భాగమై చురుగ్గా నన్ను ముందుకు నడిపించి గెలిపించిన కార్యకర్తలు నాయకులు సిపిఎం పార్టీ నుంచి సిద్ధ గొని శంకర్ బిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ సర్పంచ్ చంద్రన్నకి మరొకసారి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ నన్ను నా గెలుపుకు ఈ పద్ధతిలో నన్ను అక్కున చేర్చుకున్న చింతపట్ల గ్రామ ప్రజలందరికీ మరొక్కసారి నా అభివందనలు తెలియజేస్తున్నాను.

## మంథని గాంధీచౌక్ లో క్రిస్మస్ వేడుకలు



మంథని, డిసెంబర్-22, **(నేటి శుభోదయ):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్లు ఆదివారం రాత్రి మంథని నియోజకవర్గంలో అంబరాన్ని అంటే విధంగా సాగాయి. మంథని ప్రధాన కూడలి గాంధీ చౌక్లో పండుగ వాతావరణం నెలకొంది. కేక్ కటింగ్, చిన్నారుల నృత్యాలు, క్రైస్తవ గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి వాక్యం ఉపదేశకులుగా విచ్చేసిన కొండ్ర హానోక్ క్రీస్తు జన్మ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధులు గా వ్యవసాయ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న , విద్యుత్ సలహా మండలి సభ్యులు శశిభూషణ్ కాచే , మైనారిటీ వెల్ఫేర్ సీనియర్ అసిస్టెంట్ అప్స అభరర్ , మంథని ఎమ్మార్వో మహమ్మద్ అరిఫోద్దీన్ ,ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్ , మంథని ఆర్ ఐ , పిఏసిఎస్ ఎక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్



, మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్ హాజరై క్రిస్మస్ ఆశీస్సులు అందరి పై ఉండాలని, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సిసిఓసి కమిటీ ప్రెసిడెంట్ ఐతు ఎలీషా , ఎంసీపీఎఫ్ కమిటీ ప్రెసిడెంట్ ఐతు దేవిడ్ , వైస్ ప్రెసిడెంట్ జయరాజు , జనరల్ సెక్రెటరీ కన్నూరి అశోక్ , కోశాధికారి ఆర మల్ల దైవకృపాకర్ , జోషి కమిటీ సభ్యులు సిహెచ్ సుదర్శన్ , కాసిపేట జోసఫ్ , మంథని నవీన్, పాస్టర్లు, విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామం కోసం కృషి

### కలిసి ఉందాం..గ్రామంభివృద్ధి కోసం పాటుపడుదాం.
### అట్టహసంగా నూతన సర్పంచ్ ల ప్రమాణస్వీకారం.
### పోమాల్ పల్లి సర్పంచ్ గా బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి.



కేశంపేట ప్రతినిధి నేటి శుభోదయ : పార్టీలేకతీతంగా గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందాం అంటూ కోరారు నూతన సర్పంచ్,ఉప సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి... సోమవారం నూతన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యుల ప్రమాణస్వీకారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి జయప్రకాశ్ సమక్షంలో చేయించడం జరిగింది.ఈ సందర్భంగా నూతన సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి ప్రమాణస్వీకారం అనంతరం తొలి సంతకం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామాన్ని ఆదర్శ గ్రామం కోసం కృషి చేయడమే మన లక్ష్యం అన్నారు.అభివృద్ధి పరంగా ప్రజలతో కలిసి పనులను పూర్తి చేస్తానని అన్నారు.రాబోయే మార్చి నెలలో గ్రామంలో ఉన్న ట్యాంక్స్ లను తన సొంత ఖర్చులతో చెల్లిస్తానని హామీ ఇచ్చారు.ఈ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూపాల్ రెడ్డి,మాజి సర్పంచ్ నిదురం కృష్ణయ్య యాదవ్,వార్డు సభ్యులు చాకలి అనిత కృష్ణయ్య,నిదురం జంగయ్య,రాఘవేందర్ జీ,నిదురం వరలక్ష్మి రోషయ్య యాదవ్,హనుమగల్ల రాములమ్మ బాలయ్య,దాసరి యాదమ్మ నర్సింహా,హనుమగళ్ళ రమేష్, అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి,ఆశా కార్యకర్త పద్మమ్మ,నాయకులు బండ కృష్ణయ్య యాదవ్,మీసాల జంగయ్య,గ్రామ యువకులు,ప్రజలు,మహిళలు పాల్గొన్నారు...

## ఘనంగా కర్కపట్ల గ్రామ పంచాయతీ పాలక వర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం



గజ్వేల్ నియోజకవర్గం, 22 డిసెంబరు 2025 (నేటి శుభోదయ): సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం కర్కపట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు, నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కవిత నర్సింలు, ఉప సర్పంచ్ అన్వర్ పాషా, వార్డు సభ్యులు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలుపుతూ, మా గెలుపుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, కర్కపట్ల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని అన్నారు అనంతరం, కర్కపట్ల గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులను సన్మానించిన సీనియర్ నాయకులు సుగుణాకర్ రెడ్డి, రాళ్ళబండి బాలకృష్ణ మాట్లాడుతూ నూతన సర్పంచ్ కవిత నర్సింలు, ఉప సర్పంచ్ అన్వర్ పాషా, వార్డ్ సభ్యులకు అభినందనలు తెలిపారు కర్కపట్ల గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడాలని, గ్రామస్తులు అందరితో మమేకమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే నిధులను సద్వినియోగం చేసుకుంటూ, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని గ్రామ పంచాయతీ పాలకవర్గానికి,గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వార్డ్ సబ్యులు, పాలే మహేందర్, ఐలేని యాదవ్,కల్పన,నవనీత,భాగ్యమ్మ,గణేష్,నరేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## యువకులతో కలిసి క్రికెట్ ఆడిన డాక్టర్ మెతుకు ఆనంద్



నేటి శుభోదయ వికారాబాద్ 22డిసెంబర్ : ఈరోజు వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్తగడి సమీపంలో నిర్వహించిన హీరాకర్స్ బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ (సీజన్ - 3) లో ముఖ్య అతిథిగా హాజరైన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారు. ఈ సందర్భంగా టాస్ వేసి



మ్యాచ్ ప్రారంభించిన ఆయన యువకులతో కలిసి కొద్దిసేపు క్రికెట్ ఆడి వారిని ఉత్సహపరిచారు. అనంతరం మాట్లాడుతూ.. క్రీడలు ఆరోగ్యానికి మంచివని శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక స్థితిని మెరుగుపరచడం, ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయన్నారు. మంచి జీవనశైలిని అలవర్చడం మరియు ముఖ్యమైన జీవిత నైపుణ్యాలను నేర్పించడంలో క్రీడలు ఎంతగానో దోహదపడతాయి కాబట్టి సాధ్యమైనంత వరకు ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనాలని కోరారు.

## వివేకానంద హై స్కూల్ లో ఘనంగా మ్యాథ్స్ డే వేడుకలు






యాడికి డిసెంబర్ 22 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: మండల కేంద్రంలోని కోన రోడ్డు లో గల శ్రీ వివేకానంద హై స్కూల్ లో నేషనల్ మ్యాథ్స్ డే సందర్భంగా స్కూల్ ప్రాంగణంలో విద్యార్థులు గణిత ప్రాజెక్టులను రూపొందించి ఎగ్జిబిట్ నిర్వహించారు. విద్యార్థుల సృజనాత్మకతకు అద్దం పట్టేలా ఈ ప్రదర్శన ఆకట్టుకుంది.ఉదయం 10 గంటల నుంచి విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఎగ్జిబిట్‌ను సందర్శించి ప్రాజెక్టులను తిలకించారు. ముఖ్యంగా మ్యాజిక్ స్క్వేర్స్ పజిల్ గేమ్స్ సందర్శకులను విశేషంగా ఆకర్షించాయి. విద్యార్థుల ప్రతిభను చూసి సందర్శకులు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీ వివేకానంద హైస్కూల్ హెడ్ మిస్ట్రెస్ శైలజ విద్యార్థినీ విద్యార్థులను అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ , విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



# యువాపూర్ గ్రామ సర్పంచ్ గా మంగలి శివనీల లక్ష్మణ్ ప్రమాణ స్వీకారం




నేటి శుభోదయ వికారాబాద్ 22డిసెంబర్ : వికారాబాద్ జిల్లా నవాబ్పేట మండలానికి చెందిన యువాపూర్ గ్రామ పంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మంగలి శివనీల లక్ష్మణ్ గారు ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు ఉపసర్పంచ్ మునురు లక్ష్మీ గారు మరియు నూతన వార్డు సభ్యులందరూ ఈ కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం గ్రామంలో గౌరవంగా, అధికారికంగా




నిర్వహించబడింది. గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, గ్రామస్తులు ఈ వేడుకలో పాల్గొని కొత్తగా ఎన్నికైన ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్పంచ్ శివనీల లక్ష్మణ్ గారు గ్రామ అభివృద్ధి కోసం అందరి సహకారాన్ని కోరారు పారిశుద్ధ్యం, రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి ప్రధాన అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలియజేశారు ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతో పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అలాగే, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం గ్రామస్థులు నూతన నాయకత్వానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇది గ్రామ ప్రజాస్వామ్యంలో నూతన అధ్యాయంగా నిలిచే వేడుకగా మారింది.

# యాడికి లో సీసీ రోడ్ల నిర్మాణం పనులు..



యాడికి డిసెంబర్ 22 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు యాడికి మండలంలోని వెంగమ నాయుడు కాలనీ నందు సిసి రోడ్ల నిర్మాణం పనులు దగ్గర ఉండి యాడికి మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ, జనసేన మండల కన్వీనర్ కోడి సునీల్ కుమార్,బీసీ సెల్ అధ్యక్షుడు



తిరంపురం నీలకంఠ , విశ్వం పర్యవేక్షించడం జరిగింది. శరవేగంగా చేస్తున్న పనులను గుత్తేదారులు ఈ రోడ్ల నిర్మాణం పనులను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ఆయా కాలనీలలో రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నారు. దీనిపట్ల ఆ కాలనీవాసులు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు మరియు యాడికి మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ కి కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మహమ్మద్ రఫీ, వంకం నాగరాజు,హాజీ పీరా,హాజి మస్తాన్, సెల్ పాయింట్ చాంద్ భాషా, ఫైబర్ చందు,కోటవీధి షేక్షా,జాకీర్,హుస్సేన్,పెద్దవలి, మధు ఆచారి,నాగభూషణం, సోమ రాజేష్,మల్లి,చంటి టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# ఘనంగా కాంగ్రెస్ నేత వడ్డెబోయిన జన్మదిన వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, 25 వ డివిజన్ మాజీ కార్పొరేటర్, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహ రావు 61 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డెబోయిన మాట్లాడుతూ శుభాకాంక్షలు చెప్పేందుకు వచ్చిన నాయకులు కార్యకర్తలు అభిమానులు డివిజన్ ప్రజల సమక్షం లో కేక్ కట్ చేసి బాణసంచాలతో కాల్చి ఘనంగా పుష్ప గుచ్చం ఇచ్చి శాల్వా తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలపటం నా పుట్టిన రోజున ఇటువంటి కార్యక్రమం నిర్వహించటం చాలా ఆనందం గర్వం గా ఉంది అని ఈ కార్యక్రమం నిర్వహించిన డివిజన్ కాంగ్రెస్ కమిటీ సభ్యులకు



కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రముఖులు మహాకాళి చంద్రశేఖర్, మండేపూడి, నోముల శ్రీనివాస్, రామారావు, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పూర్ణ, నాగిశెట్టి రాధాకృష్ణ, నగర కాంగ్రెస్ నాయకులు మైనారిటీ అధ్యక్షులు ఎస్కే అబ్బాస్, మహమ్మద్, ఎస్టీ సెల్ నాయకులు డి వెంకట్రావు, సంపటం నరసింహ రావు, శెట్టి రంగరావు, ఎ నరసింహ రావు, వడ్డెబోయిన శంకర్, రాకొండే కృష్ణ, కాజ, కందికొండ శ్రీను, తుమ్మూరు రామిరెడ్డి, గంగిశెట్టి శ్రీను, ఎలగందుల శ్రీనివాస్, ఎరువ కృష్ణమూర్తి, గార్ల వెంకన్న, నగర ఎస్సీ సెల్ నాయకులు మార్కపూడి నాగభూషణం, పంది నరేష్, బొడ్డు మధు, గట్టికొండ గురుమూర్తి, ముదులఘర్ శ్రీనివాస్, గుజ్జరు శ్రీను, సాయి, వాసు, మహమ్మద్ జాని, గోజే వీరన్న, అనిశెట్టి గిరి బాబు, మారగాని వెంకట్, మారగాని రాంబాయి, మహీ ప్రసాద్, వై ఉదయ్, కే రమేశ్, కంబాల అచ్యుత ప్రసాద్, జోష్నా, పంది ఉమా, ఫర్జానా, సైదాబి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాక వెంకటస్వామి వర్ధంతి వేడుకలు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న




మంథని, డిసెంబర్-22, నేటిశుభోదయ: రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వర్గీయ (కాకా) గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న,జిల్లా ఉపాధ్యక్షులు నూకల బానయ్య, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం,మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎరుకల ప్రవీణ, బీసీ సెల్ మండల అధ్యక్షులు ఐలి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొండ శంకర్ మాట్లాడుతూ.....కేంద్ర మాజీ మంత్రి కాకా వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా కాకా సేవలను కొనియాడారు. తెలంగాణ ఏర్పాటులో కాకా కీలక పాత్ర పోషించారని తెలిపారు. హైదరాబాద్లో ఇండ్లు లేని వేలది మందికి గుడిసెలు వేయించారని గుర్తు చేశారు.బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని చెప్పారు. ఇండ్లు లేని పేదలకు కాకా గుడిసెలు వేయించారు. సుమారు 75 వేల మందికి పట్టాలు ఇప్పించారు. ప్రైవేట్ రంగంలో తొలిసారి పెన్షన్ స్కీమ్ తీసుకొచ్చారు అని గుర్తు చేశారు.కాకా వెంకటస్వామి వారసులు గడ్డం వివేక్ గాని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ వారి వారసత్వాన్ని ముందుకు తీసుకెళుతున్నారు వారి గెలుపులో మంత్రి శ్రీధర్ బాబు,, యువనేత దుద్దిళ్ళ శ్రీను బాబు ముఖ్య పాత్ర పోషించి పెద్దపల్లి ఎంపీ గా గడ్డం వంశీకృష్ణ ను అధిక మెజార్టీతో గెలుపులో తోడైనారు. వారు పెద్దపెల్లి ఎంపీగా మంథని నియోజక వర్గానికి ఎంపీ నిధులను కేటాయించి ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు చేయాలని నాయకులు అన్నారు.కాగా వెంకటస్వామి ఆనాడు సింగరేణి మరి ఎఫ్సీఐ కంపెనీలు నష్టాలలో కోరుకుపోతున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం తోటి కొట్లాడి దానికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి లాభాల బాటలో వేసినటువంటి మహనేత వెంకట స్వామివారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, అనుబంధ సంఘాల నాయకులు, అన్ని విభాగాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# తరగతి గదులలోనే దేశభవిష్యత్తు తయారవుతుంది

## రాష్ట్ర బి. సి. మంత్రి సవితమ్మ



అవనిగడ్డ, డిసెంబర్ 22 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ): తరగతి గదులలోనే దేశ భవిష్యత్తు తయారవుతుందని, రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది రాష్ట్ర మంత్రువర్యులు సవితమ్మ అన్నారు. సోమవారం నియోజకవర్గ పరిధిలోని మోపిదేవి ప్రభుత్వ పాఠశాలలో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ విద్య ఎంత ముఖ్యమో విద్యార్థుల సంక్షేమం కూడా అంతే ముఖ్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ,మంత్రి లోకేష్ భావన అన్నారు. విద్యా వ్యవస్థను గాడిలో పెడుతూనే విద్యార్థుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ముస్తాబు కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. మెగా పిటిఎం పేరుతో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశాలకు శ్రీకారం




చుట్టమన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కార్పొరేట్ విద్యా సంస్థల మాదిరిగా మెగా పిటిఎం సమావేశాలు నిర్వహిస్తున్నామని, మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేశామని, వచ్చే ఏడాది కూడా డీఎస్సీ ని నిర్వహించబోతున్నామని తెలిపారు. పాఠశాలలలో ఉపాధ్యాయులు ఒత్తిడి పడకూడదని,సిలబస్ ఆలస్యం కాకూడదని అకడమిక్ ఇన్ స్ట్రక్టర్ల నియమించామన్నారు. ఇప్పుడు విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రత,కేర్ శిక్షణ, మంచి అలవాట్లు, ఆత్మవిశ్వాసం ఇచ్చే విధంగా ముస్తాబు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు,హాస్టళ్లలో ఈ ముస్తాబు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాము అన్నారు. పాఠశాలలో ప్రతి తరగతి గదుల లో ముస్తాబు కార్నర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని,విద్యార్థులు ఎవరైనా ఇంటిదగ్గర సరిగ్గా తయారై రాకపోతే అలాంటి విద్యార్థులకు ముస్తాబు కార్నర్ దగ్గర అన్ని సౌకర్యాలు కలగజేస్తారన్నారు. విద్యార్థులు శుభ్రంగా తయారై వచ్చారా లేదా అన్న విషయాన్ని స్కూల్ సిబ్బంది పర్యవేక్షణలో జరుగుతున్నది అన్నారు. విద్యార్థులలో వ్యక్తిగత పరిశుభ్రత ప్రోత్సహించడానికి ప్రతి వారం ముస్తాబు స్టార్ పేరుతో ప్రోత్సకాలు అందిస్తామన్నారు. నెలవారి పరిశుభ్రమైన తరగతి గది,వసతి గృహం అవార్డులు అందిస్తామన్నారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని సీఎం చంద్రబాబు , మంత్రి లోకేష్ లక్ష్యం అని,ఇందులో భాగంగా తల్లికి వందనం పథకం అమలు చేసాం.ఒక్కొక్క విద్యార్థికి 15000 రూపాయలు అందజేస్తున్నామన్నారు.42.69 లక్షల మంది తల్లులకు 9,407 కోట్లు అందజేసామని,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యా మిత్ర కిట్లు అందజేసమని,ఆ కిట్లలో 2,300రూ. విలువైన పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్స్,నోట్ బుక్స్, యూనిఫామ్ లు ఉంటాయని, ఈ ఏడాది మాదిరిగానే రాబోయే ఏడాది కూడా విద్యా మిత్ర కిట్లు అందజేస్తామని తెలిపారు. ఇందుకోసమే కూటమి ప్రభుత్వం 830 కోట్లు విడుదల చేసిందన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలల కాలంలో బీసీ హాస్టళ్లకు, గురుకుల మరమ్మతులకు, నిర్మాణాలకు, 140 కోట్లు వెచ్చించింది అన్నారు.గత జగన్ రెడ్డి ప్రభుత్వం పెట్టిన డైట్, కాస్మోటిక్ బకాయిలను కూడా ఈ ప్రభుత్వం చెల్లించిందన్నారు. బీసీ హాస్టల్లో రుచికరమైన మెనూను అందించడానికి కమాటీలు, కుక్ ల పోస్టులను భర్తీ చేశామన్నారు. త్వరలో హాస్టల్లో పారిశుద్ధ సిబ్బందిని నియమించబోతున్నామన్నారు. రాష్ట్రంలో మరిన్ని బీసీ గురుకులాలను నిర్మించబోతున్నామని తెలిపారు. ఇలాగే విద్యార్థులకు అనేక రకాల వసతులు, సౌకర్యాలు అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంఅన్నారు.విద్యార్థులభవిష్యత్తుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, రాష్ట్ర శాలివాహన వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్ ప్రేరేపి, రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శౌంఠి శివరాం ప్రసాద్ గౌడ్, మరియు మార్కెట్ యార్డ్ చైర్మన్లు, స్థానిక తెలుగుదేశం నాయకులు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విపత్తులపై విజయవంతంగా ముగిసిన మాక్ ఎక్సర్ సైజ్

**నిశితంగా పర్యవేక్షణ జరిపిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**హంగర్గ,జిల్లా జనరల్ ఆసుపత్రి,రఘునాథ చెరువు ప్రాంతాలలో కొనసాగిన మాక్ డ్రిల్**

**వాస్తవికతను ఆవిష్కరించేలా సహాయక చర్యలు**

**జిల్లా యంత్రాంగాన్ని అభినందించిన ప్రత్యేక పరిశీలకుడు**

**ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించిన రెస్క్యూ బృందాలు**

**డ్రోన్ లు,వాటర్ బోట్ లు,అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం**

**విశేష సేవలు అందించిన ఎస్.డీ.ఆర్.ఎఫ్,ఎన్.సీ.సీ, ఆపదమిత్ర వాలంటీర్లు**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 22 నేటి శుభోదయ: వరదలు,విపత్తులు సంభవించిన సమయాలలో చేపట్టాల్సిన తక్షణ చర్యలు,తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల విషయంలో సన్నద్ధతను తెలుసుకునేందుకు వీలుగా సోమవారం నిజామాబాద్ జిల్లాలో చేపట్టిన మాక్ ఎక్సర్ సైజ్ విజయవంతంగా కొనసాగింది.జిల్లా పాలనాధికారి టి.వినయ్ కృష్ణారెడ్డి పర్యవేక్షణలో మూడు చోట్ల ఏకకాలంలో నిర్వహించిన కార్యక్రమాలు విపత్తుల నిర్వహణలో జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా సమాయత్తం అయి ఉందన్న విషయాన్ని ప్రయోగాత్మకంగా నిరూపించాయి.విపత్తుల సమయాలలో ప్రజల ప్రాణ,ఆస్తి నష్టాన్ని నివారించేలా మాక్ ఎక్సర్ సైజ్ ద్వారా చేపట్టిన సహాయక చర్యలు వాస్తవికతను మరిపించేలా చేశాయి.అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో వ్యవహరిస్తూ,విపత్తుల సమయాలలో ఏవిధంగా వ్యవహరించాలన్నది కళ్ళకు కట్టినట్టు ఆచరణాత్మక రూపంలో చేసి చూపించారు.డ్రోన్ లు,వాటర్ బోట్ లు,అంబులెన్స్ లు,అగ్నిమాపక శకటాలు,ఇతర అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ చేపట్టిన సహాయక చర్యలు విపత్తుల నిర్వహణపై సన్నద్ధతను చాటిచెబుతూ ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందింపజేశాయి.ఆయా శాఖల అధికారులతో పాటు ఎస్.డీ.ఆర్.ఎఫ్,ఎన్.సీ.సీ,ఆపదమిత్ర వాలంటీర్లు మాక్ డ్రిల్ విజయవంతానికి దోహదపడ్డారు.తెలంగాణ వరప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు మిగులు జలాలు నిలిచి ఉండే మంజీరా తీర ప్రాంతమైన బోధన్ మండలం హంగర్గ శివారుతో పాటు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి,ఖిల్లా రఘునాథ చెరువు వద్ద మూడు చోట్ల ఏకకాలంలో విపత్తుల నిర్వహణపై మాక్ ఎక్సర్ సైజ్ జరిపారు.హంగర్గ వద్ద జరిగిన కార్యక్రమాన్ని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి స్వయంగా పర్యవేక్షించారు.వరద జలాలు గ్రామాన్ని ముంచెత్తే ప్రమాదం తలెత్తిన సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు,చేపట్టాల్సిన తక్షణ చర్యలను వాస్తవిక రూపంలో మాక్ ఎక్సర్ సైజ్ ద్వారా చేసి చూపించారు.ముంపు ప్రభావానికి గురి అయిన వారిని బోట్లు,అంబులెన్స్ లు,ఇతర వాహనాలలో కోప్పర్గా గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస శిబిరానికి తరలించి సహాయక చర్యలు చేపట్టిన దృశ్యాలు వాస్తవికతకు అద్దం పట్టాయి.వైద్య శిబిరాలను నెలకొల్పి ఆరోగ్య సేవలు అందించడం తదితర సహాయక చర్యలను కలెక్టర్ తో పాటు బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఎగువన గల విష్ణుపురి,నిజాంసాగర్,గడ్డెన్నవాగు ప్రాజెక్టుల నుండి వచ్చే వరద జలాల ప్రవాహాన్ని కలెక్టర్ స్వయంగా ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ తదనుగుణంగా చర్యలకు ఆదేశించారు. సమాచారాన్ని ఉన్నతాదికారులకు వివరిస్తూ,తక్షణ చర్యల కోసం అవసరమైన సహాయాన్ని కోరారు.ప్రజలతో పాటు మూగజీవాల ప్రాణాలను కాపాడేలా



చర్యలను పర్యవేక్షిస్తూ,రిలీఫ్ క్యాంప్ ను సందర్శించి బాధితులకు అందిస్తున్న తోడ్పాటు,వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఎగువ నుండి వచ్చే వరద ఉధృతికి తగినట్టుగా ఎస్సారెస్పి ప్రాజెక్టు నుండి దిగువ గోదావరిలోకి నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకున్నారు.మాక్ డ్రిల్ సందర్భంగా ఈ తరహాలో అన్ని వాస్తవ రూపంలో చర్యలు తీసుకోవడం మాక్ ఎక్సర్ సైజ్ ప్రాధాన్యతను చాటింది.నిజామాబాద్ నగరంలోని రఘునాథ చెరువు వద్ద వరద జలాలలో చిక్కుకుపోయిన వారిని,నీటి ప్రవాహంలో కొట్టుకుతుపోతున్న వారిని కాపాడి,వారికి తక్షణ వైద్య సేవలు,సహాయక చర్యలు చేపట్టే కార్యక్రమాలు విపత్తుల సందర్భంగా నెలకొనే హడావుడిని తలపించాయి.చెరువు నీటిలో చిక్కుకున్న వారిని డ్రోన్ల సహాయంతో గుర్తిస్తూ,బోట్ల ద్వారా ఎస్.డీ.ఆర్.ఎఫ్ సిబ్బంది వారిని కాపాడడం,ఒడ్డుకు చేర్చిన వెంటనే వైద్య సిబ్బంది ప్రాథమిక చికిత్స జరిపి అంబులెన్స్ లలో ఆసుపత్రికి తరలించడం వంటి సహాయక చర్యలు అధికార యంత్రాంగం సన్నద్ధతను నిరూపించాయి.జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి పరమేశ్వర్,మత్స్య శాఖ సహాయ సంచాలకులు ఆంజనేయస్వామి ఇతర అధికారులు సహాయక చర్యలను పర్యవేక్షించారు.కాగా,ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని వరద జలాలు చుట్టుముట్టిన సమయంలో గ్రౌండ్ ఫ్లోర్ లోని పేషెంట్లను హుటాహుటిన పై అంతస్తులకు చేర్చి,వారి ప్రాణాలను ఎలా కాపాడాలి అనే దానిపై మాక్ ఎక్సర్ సైజ్ ద్వారా ఆచరణాత్మక రీతిలో చేసి చూపించారు.నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ పర్యవేక్షణలో మాక్ డ్రిల్ జరిగింది.పోలీస్,ఫైర్,రెవెన్యూ, ఫిషరీస్, హెల్త్, ట్రాన్స్పోర్ట్ తదితర అన్ని శాఖలు చక్కటి సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ మాక్ ఎక్సర్ సైజ్ ను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమం ప్రాధాన్యతను గుర్తించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్ని శాఖల అధికారులను సమాయత్తం చేస్తూ,ముందస్తుగానే పక్కా పర్యవేక్షణతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయడం సత్ఫలితాలు అందించింది.మాక్ ఎక్సర్ సైజ్ నిర్వహణ తీరును పరిశీలించేందుకు హైదరాబాద్ నుండి ప్రత్యేకంగా విచ్చేసిన అబ్జర్వర్ పి.సురేష్ కుమార్ వాస్తవికతను మరిపించే విధంగా కొనసాగిన సహాయక చర్యలను చూసి సంతృప్తి వెలిబుచ్చారు.ఆశించిన దానికంటే మరెన్నో రెట్లు ఎక్కువగా విపత్తుల నిర్వహణపై సహాయక చర్యలను కళ్ళకు కట్టినట్టు మాక్ డ్రిల్ ద్వారా చేసి చూపించారని జిల్లా యంత్రాంగాన్ని,అధికారులను అభినందించారు.ఆకస్మిక వరదలు,విపత్తులు సంభవించిన సమయాలలోనూ వాటిని ధైర్యంగా ఎదుర్కొంటారనే నమ్మకాన్ని మాక్ ఎక్సర్ సైజ్ ద్వారా కలిగించారని,ఈ కార్యక్రమం నిర్వహణ సందర్భంగా ఎక్కడ కూడా ఎలాంటి లోటుపాట్లు,తప్పిదాలు జరుగలేదని అన్నారు.ఇదే తరహా స్ఫూర్తిని కొనసాగిస్తూ,విపత్తుల నిర్వహణపై ఎప్పటికప్పుడు ఆధునిక సాంకేతికతను వినియోగించుకుంటూ సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని,ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయాలలో సమర్ధవంతంగా సేవలు అందించాలని సూచించారు.మాక్ ఎక్సర్ సైజ్ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# సైబర్ నేరల నుంచి ప్రజలను రక్షించేందుకే సైబర్ భద్రత డిజిటల్ ఫోరెన్సిక్స్ ప్రయోగశాల దోహదపడుతుంది

రాష్ట్ర శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు

పెనమలూరు, డిసెంబర్ 22 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): సైబర్ మోసాల నుండి ప్రజలను రక్షించేందుకు సైబర్ భద్రత డిజిటల్ ఫోరెన్సిక్ ప్రయోగశాల ఎంతగానో దోహదపడుతుందని, విద్యార్థులు బాగా శిక్షణ పొంది ఆ దిశగా ప్రజలందరికీ అవగాహన కలిగించాలని రాష్ట్ర శాసనసభ సభాపతి గౌరవ చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం నియోజకవర్గ కేంద్రమైన పెనమలూరులోని కానూరులో కాకినాడ సి పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సిఎండి కెవి రావు అందించిన 1.36 కోట్ల రూపాయల విరాళంతో కెవి రావు పేరిట ఏర్పాటు చేసిన సైబర్ భద్రత డిజిటల్ ఫోరెన్సిక్ ప్రయోగశాలను రాష్ట్ర శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఉపసభాపతి గౌరవ రఘురామ కృష్ణంరాజుతో కలసి ప్రారంభించారు. అనంతరం ఆ ప్రయోగశాల సైబర్ నేరాలను ఎలా పసిగట్టి నియంత్రిస్తుందో వారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నప్పటికీ నేరాలు దోపిడీ కూడా పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ దాన్ని అరికట్టేందుకు సైబర్ భద్రత డిజిటల్ ఫోరెన్సిక్ కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మన సెల్ ఫోన్ లకు నేరస్తులు సందేశాలు పంపుతుంటారని పొరపాటున దాన్ని క్లిక్ చేస్తే మనకు తెలియకుండానే మన బ్యాంకు ఖాతాల్లో డబ్బులు మాయమైపోతున్నాయన్నారు. దీనిని అరికట్టవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సిద్ధార్థ విద్యాసంస్థలు నెలకొల్పి 50 సంవత్సరాలు కావడం చాలా సంతోషమని గతంలో ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తాను మంత్రిగా ఈ విద్యాసంస్థలకు వచ్చానని గుర్తు చేసుకున్నారు. సిద్ధార్థ విద్యాసంస్థలు ఉత్తమ విద్యాసంస్థలని కొనియాడారు. చాలామందికి సెల్ఫోన్ ఉంది కానీ సాంకేతిక పరిజ్ఞానం తెలియదని సైబర్ నేరాలను నియంత్రించేందుకు సాంకేతిక పరిజ్ఞానంతో ప్రయోగశాలను ఏర్పాటు చేయుటకు ముందుకు వచ్చి విరాళం అందించిన కె.వి. రావు అభినందనీయులన్నారు. తెలుగు రాష్ట్రాలకు ఉపయోగపడే విధంగా సిద్ధార్థ విద్యాసంస్థల్లో ఈ ప్రయోగశాలను ఏర్పాటు చేసినందుకు ఇందులో తాను పాల్గొనే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. సైబర్ నేరాలను నియంత్రించుటకు పోలీస్ శాఖ వారికి సాంకేతిక పరిజ్ఞానం చాలా అవసరం అంటూ వారికి



కూడా ఈ ప్రయోగశాలతో అనుసంధానం చేసి శిక్షణ ఇవ్వాలన్నారు. గ్రామస్థాయి నుండి ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులు బాగా శిక్షణ పొంది ఆ దిశగా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. సైబర్ నేరాలు అదుపులో శిక్షణ పొందితే విద్యార్థులకు రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రజల కష్టాలను తీర్చాల్సిన బాధ్యత యువతరంపై ఉందన్నారు. నేటి యువతరం రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కష్టపడి నలుగురికి ఉపయోగపడే పనులు చేయాలన్నారు. నేడు రాజకీయాలు భ్రష్టు పడ్డాయని, మంచి భవిష్యత్తు కోసం యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు ఉపసభావతి రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ సిద్ధార్థ విద్యాసంస్థలు ఎంతో ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థలని కొనియాడారు. దాత కెవి రావు ఎదుటివారిని బాగా పసిగట్టగలిగే సత్తా ఉందని అందరూ సాంకేతిక పరిజ్ఞానం నేర్చుకోవాలని ఉద్దేశంతో అద్భుతమైన ప్రయోగశాల ఏర్పాటుకు సహృదయంతో విరాళం అందించడానికి తెలుగు రాష్ట్రాల్లో తొలిసారిగా సిద్ధార్థ విద్యాసంస్థల్లో నెలకొల్పుటకు ముందుకు రావడం చాలా సంతోషదాయకమన్నారు. సైబర్ నేరాల అదుపు చేయడంపై శిక్షణ పొంది అవగాహన చేసుకుంటే భవిష్యత్తు ఎంతో ఉందని విద్యార్థులు ఆ దిశగా ముందుకు రావాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకుని నేరాలని పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా ముందడుగు వేసి పూర్వపు 13 జిల్లాల్లోనూ ఇటువంటి సైబర్ నియంత్రణ కేంద్రాలను ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యాసంస్థల యాజమాన్యం దాత కె.వి.రావును, శాసనసభ సభాపతి, ఉప సభావతీలను ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యాసంస్థల అధ్యక్షులు ఎం రాజయ్య కార్యదర్శి శ్రీ లక్ష్మణరావు ఉప కులపతి ప్రొఫెసర్ పి. వెంకటేశ్వరరావు, ప్రో విసి ఏవి రత్న ప్రసాద్, పిన్నమనేని వైద్య కళాశాల డైరెక్టర్ సివి రావు, సిద్ధార్థ విద్యాసంస్థల డీన్ లు, హెచ్ ఓ డిలు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 22 నేటి శుభోదయ: బోధన్ మండలం మావందిఖుర్దు గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువుల గోడౌన్ ను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గిడ్డంగిలో నిలువ ఉన్న ఎరువులను పరిశీలించారు. స్టాక్ బోర్డుపై ప్రదర్శించిన వివరాలకు అనుగుణంగా నిల్వలు ఉన్నాయా అని గమనించారు. యాసంగి సీజన్ లో ఎంత మొత్తంలో యూరియా ఎరువు అవసరం పడుతుందని ఆరా తీశారు. స్టాక్ కొంత మిగిలి ఉండగానే, ఇండెంట్ పెట్టి కొత్త స్టాక్ తెప్పించుకోవాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ప్రైవేట్ డీలర్లు కూడా నిబంధనలను పాటిస్తూ, ఎరువుల విక్రయాలు జరిపేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రస్తుత ఖరీఫ్ తరహాలోనే యాసంగి సీజన్ కు సంబంధించి కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా ఇప్పటి నుండే ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా ఎరువుల పంపిణీ జరగాలని సూచించారు. ఎరువుల గోడౌన్ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వీరా స్వామి, స్థానిక అధికారులు ఉన్నారు.

## వెల్జాల్ చెరువు నీరు విడుదల, ఆనందంలో రైతులు

### వెల్జాల్ గ్రామ సహదేవ సముద్రం (చెరువు) దిగువ పొలాలకు నీరు విడుదల





నేటిశుభోదయ:తలకొండపల్లి : తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని సహదేవ సముద్రం (చెరువు తుము) నుండి దిగువ పంటపొలాలకు నీటిని విడుదల చేసిన గ్రామ సర్పంచ్ వానరాసి రాములమ్మ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సి ఎల్. శ్రీనివాస్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ చెరువులో అందుబాటులో ఉన్న నీటిని వ్యవసాయ అవసరాల కోసం రైతులకు వదలడం జరిగింది. రైతన్నే రాజు అని నమ్మే మన గ్రామంలో, చెరువు నీరు పంటలకు ప్రాణం పోసేలా విడుదల చేయబడింది. ఈ నీటితో పచ్చని పొలాలు, సమృద్ధిగా పంటలు పండాలని ఆకాంక్షిస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వానరాసి వెంకటేష్, ఉప సర్పంచ్ విజయలక్ష్మి విజయ్ కుమార్, మాజీ జడ్పీ కోఆప్షన్ మూజీ బూర్ రహేమాన్, మాజీసర్పంచ్ బాలకిష్టయ్య, వార్డు సభ్యుడు ఆంజనేయులు నాయకులు యాదయ్య, మోహన్ లాల్, వెంకటయ్య, బుచ్చయ్య, ప్రకాష్ గౌడ్, జంగయ్య, కృష్ణ, గణేష్, యాదయ్య, కృష్ణయ్య గౌడ్, సుల్తాన్, వెంకటయ్య, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు...

## ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి







నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 22 నేటి శుభోదయ: స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సన్నాహక ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం హైదరాబాద్ నుండి ఎన్నికల విభాగం అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈ.ఆర్.ఓలు, ఏ.ఈ.ఆర్.ఓలతో ఎస్ ఐ ఆర్ సన్నాహక ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ..ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అమలు చేయనున్న దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్దిష్ట గడులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే వారంలోగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో స్పష్టమైన ప్రగతి కనిపించాలన్నారు. మ్యాపింగ్ ప్రక్రియతో పాటు ఓటర్ల జాబితాలో సరిగా లేని పాత ఫొటోలు, పేర్లు, జెండర్ వంటివి తప్పుగా ఉన్నట్లయితే ఫారం 8 ద్వారా సవరించాలని సూచించారు. ఎస్ ఐ ఆర్ సన్నాహక ప్రక్రియను వచ్చే జనవరి13లోగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ..ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వారం రోజుల్లో పూర్తి చేస్తామని అన్నారు. ఇప్పటికే రూరల్ నియోజకవర్గాలలో పూర్తి చేశామని, అర్బన్ సెగ్మెంట్ లో వేగవంతంగా చేపట్టి గడువు లోపు పూర్తి చేస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు గుడ్ న్యూస్..

### తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం..!




నేటి శుభోదయ ప్రతినిధి 22డిసెంబర్ :తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మహిళా ప్రయాణికులకు ప్రత్యేక కార్డులు పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఇవాళ(ఆదివారం) ప్రజా భవన్‌లో ఆర్టీసీ, బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో పలు కీలక అంశాలపై చర్చించారు. అనంతరం సంక్షేమ పథకాల అమలుపై కీలక సూచనలు చేశారు.

### లాభాల్లోకి ఆర్టీసీ: మల్లు భట్టి విక్రమార్క

మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని వ్యాఖ్యానించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా రూ.255 కోట్ల ట్రిప్స్ పూర్తి అయ్యాయని పేర్కొన్నారు. పీఎం ఈ- డ్రైవ్ కింద హైదరాబాద్‌కు 2,800 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయని, నిజామాబాద్, వరంగల్‌కు 100 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించామని తెలిపారు. ఆర్టీసీ పీఎఫ్ బకాయిలు రూ.1,400 కోట్ల నుంచి రూ.660 కోట్లకు తగ్గించామని పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సరం తొలి రోజునే పుస్తకాలు, యూనిఫాంలు, షూస్ పంపిణీకి చర్యలు చేపట్టామని తెలిపారు. నాయీ బ్రాహ్మణ, రజక సంఘాలకు ఉచిత విద్యుత్ బిల్లుల నెలవారీ విడుదల చేస్తున్నామని అన్నారు. 100 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఒకేసారి అనుమతి ఇచ్చామని.. ఇందుకోసం కార్పొరేట్ స్థాయి భవనాల నిర్మాణం చేస్తున్నామని వివరించారు. గురుకులాల కోసం రూ.152 కోట్లు విడుదల చేశామని తెలిపారు. 30 వేల కాటమయ్య రక్షణ కిట్లు పంపిణీ చేశామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు..

## గడ్కోల్‌లో సర్పంచ్ ప్రమాణ స్వీకార మహోత్సవం

### ముఖ్యఅతిథిగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 22 నేటి శుభోదయ: సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామపంచాయతీలో నూతన సర్పంచ్, ఉపసర్పంచ్ సహా పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తోందని పేర్కొన్నారు. స్థానికంగా జరిగిన ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఎన్ని కుట్రలు చేసినప్పటికీ 30 శాతానికి మించని ఓటు శాతానికే పరిమితమయ్యాయని చెప్పారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని 140 గ్రామపంచాయతీలలో 60 శాతం స్థానాలు కాంగ్రెస్ పార్టీ దక్కించుకున్నదని తెలిపారు. మహిళలు, యువత, విద్యావంతులు కాంగ్రెస్ ప్రభుత్వ సుపరిపాలనపై నమ్మకం ఉంచి విజయాన్ని అందించారని పేర్కొన్నారు. రైతు సంక్షేమాన్ని ప్రాణప్రదంగా చూస్తున్న ప్రభుత్వం, రైతుల వరి ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేసి, బోనస్ అందజేసిందని చెప్పారు. మహిళల అభ్యుదయానికి పావుల వడ్డీపై రుణాలు అందిస్తున్నామనీ, దీని ద్వారా మహిళా వర్గం ఆర్థికంగా బలపడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నారని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు వెల్మ భాస్కర్ రెడ్డి, ఉమ్మాజీ నరేష్, గొల్ల ఎర్రన్న, మండల అధ్యక్షుడు బాకారం రవి, మునుపెల్లి సాయి రెడ్డి, శేఖర్ గౌడ్, బాకారం సంతోష్, నూతన పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తలకొండపల్లి బీజేపీ 9వ వార్డు నెంబర్ గా తిరుమణి అనూష రవి గౌడ్ ప్రమాణ స్వీకారం



నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ నుండి బలపరిచిన అభ్యర్థి తిరుమణి అనూష రవి గౌడ్ విజయం సాధించిన సందర్భంగా నేడు గ్రామపంచాయతీలో మండల ఎంపీడీవో శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించడం జరిగింది. నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా వారందరికీ హార్దిక శుభాకాంక్షలు..తెలియజేసిన తలకొండపల్లి మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు తిరుమణి రవి గౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ పార్టీ, అభ్యర్థులు మీ మీ గ్రామాలలో గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని, పాలకుడిగా కాదు ఇంటి సేవకుడిగా పని చేయాలని, పదవి కోసం కాకుండా మన ఊరి ప్రగతి కోసం, పాటుపడుతూ, అధికారం చెలాయించడానికి కాకుండా ఆప్యాయంగా ఆదుకోవడానికి ముందుకు రావాలని తెలిపారు. కార్యక్రమంలో తలకొండపల్లి బీజేపీ సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు




మంథని, డిసెంబర్-22, నేటిశుభోదయ: మంథని పట్టణ కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికల) లో గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలందరికీ గణిత బోధానోపకరణాల మేళా, గణిత క్విజ్, గణిత జ్ఞాపకశక్తి పరీక్ష పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత, ఉపాధ్యాయులు జి. భరత్ రెడ్డి, బి. విజయ్ కుమార్, డి. కుమార్, సురేష్, శ్రీనివాస్, బి. మధుసూదన్, ఎం. రమేష్, పోచయ్య, కేశవులు, రవీందర్, ఉమా మహేశ్వర్, శేషాద్రి, పరంజ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## "విజన్" హై స్కూల్ ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవం




యాడికి డిసెంబర్ 22 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : విజన్ హై స్కూల్ విద్యార్థులు - ఉపాధ్యాయ బృందం గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి గణిత




ఉపాధ్యాయులచే పూలమాల వేసి నివాళు లర్పించారు. రామానుజన్ అతి చిన్న వయసులోనే గణితం పట్ల అసాధారణ ప్రతిభ కనబరిచి, భారతదేశ కీర్తిని ప్రపంచ దేశాలకు ఇనుమడింపజేశారని, ఆయన రాసిన పుస్తకాల లోని సమస్యల కు సమాధానం కనుక్కోవడానికి ఇప్పటి శాస్త్రజ్ఞులకు కూడ కష్టతరమని, దీనిని బట్టి ఆయన మేధో సంపత్తి ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చని వివరించడం జరిగింది. గణితం గురించి యాక్టివిటిల రూపంలో విజన్ విద్యార్థుల ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయులకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజన్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

## ఘనంగా నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

### చింతపట్ల గ్రామ నూతన సర్పంచ్ గా తొట్ట రమేష్ ఉపసర్పంచ్ గా కాయితి శ్రీనివాస్ రెడ్డి.





ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి డిసెంబర్ 22: యాచారం మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలో ప్రమాణ స్వీకారం సందర్భంగా గ్రామ సర్పంచ్ తొట్ట రమేష్ ఉప సర్పంచ్ కాయితి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, వార్డ్ నెంబర్ల సహకారంతో చింతపట్ల గ్రామంలో ఉన్న సమస్యలను అన్నింటిని తీరుస్తామని అన్నారు. ఇప్పటివరకు మన గ్రామంలో ఎలాంటి సమస్యలున్న వాటిని పరిగణలోకి తీసుకొని అధికారులు సహకారంతో మన గ్రామాన్ని మరింత ముందుకు తీసుకుపోయే విధంగా ప్రయత్నం చేస్తామని అన్నారు. మాకు ఇంత పెద్ద మెజారిటీ ఇచ్చి ఆదరించిన చింతపట్ల గ్రామ ప్రజలకు మరొకసారి కృతజ్ఞతలు తెలుపుతున్నాము. సిపిఎం పార్టీ బలపరిచిన టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను చింతపట్ల గ్రామ ప్రజలు ఆదరించినందుకు మరొకసారి ధన్యవాదాలు తెలుపుతున్నాము సిపిఎం పార్టీ కార్యకర్తలు నాయకులు డిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అందరికీ చింతపట్ల గ్రామపంచాయతీ తరుపున మరొకసారి ధన్యవాదాలు తెలుపుతూ, గ్రామ ప్రజలైన మీరు ఈ అధికారాన్ని మాకు కట్టబెట్టినందుకు ఎల్లవేళలా మీకు రుణపడి ఉంటామని మీరు ఇచ్చిన ఈ అధికారాన్ని దుర్వినియోగం చేయమని మాట ఇస్తూ చింతపట్ల గ్రామ సర్పంచి ఉపసర్పంచ్లు గా మేము హామీ ఇస్తున్నాము ప్రజల సమస్యలే మా సమస్యలుగా పనిచేస్తామనిఅన్నారు. ఉపయోగించుకొని ఆ పనిని అన్నింటిని భారత రాజ్యాంగం పట్ల మీ పదవి ప్రమాణ స్వీకారం స్వీకరించబడిది కనుక ఈ యొక్క ప్రమాణ స్వీకారానికి బాధ్యత వహించి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని గొప్పగా కొనసాగించినందుకు మండల స్పెషల్ ఆఫీసర్ రవినాథ్ గ్రామ సెక్రెటరీ రవికుమార్ రెడ్డికి ధన్యవాదములు. ఎన్నికల్లో గెలుపు గర్వానికి కాదు సేవకు గుర్తు. ఓటమి అవమానానికి కాదు మార్పుకు అవకాశం గెలిచిన వ్యక్తి బాధ్యత మర్చిపోకూడదు. ఓడిన వ్యక్తి ధైర్యం కోల్పోకూడదు ఇద్దరికీ ఒకే లక్ష్యం ప్రజల విశ్వాసం అని గొప్ప సందేశాన్ని గ్రామ ప్రజలకు ఇచ్చారు.



## గీతాంజలిలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల శ్రీనివాస నగర్ లో గల గీతాంజలి విద్యానికేతన్ లో గణిత దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ టీవీ అప్పారావు, డైరెక్టర్లు టి పద్మ, టి అరుణ్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ వేడుకలలో ప్రైమరీ స్కూల్ విద్యార్థులు, హైస్కూల్ విద్యార్థులు వివిధ గణిత నమూనాలను ప్రదర్శించారు. గణితంలో ప్రాథమిక భావనలు తెలియజేసే గణిత నమూనాలను, జ్యామితీయ, త్రికోణమితికి సంబంధించిన వివిధ గణిత నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. విద్యార్థులు దాదాపు 200 పైగా గణిత నమూనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

